జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 3   సంచిక - 24        పక్షపత్రిక        డిసెంబర్ 16-31, 2012



## అంతం కాదిది .. ఆరంభం

## సురాజ్య జన చైతన్య దీక్ష









విజయనగరంలో సురాజ్య దీక్ష



నెల్లూరులో సురాజ్య దీక్ష



నరసాపురంలో సురాజ్యం మార్చ్ - మానవహారం



విశాఖపట్టణం లో సురాజ్య దీక్షప్రారంభం



తణుకులో సురాజ్యం మార్చ్ - సభ



వినుకొండ సురాజ్యం మార్చ్ - సభ



శ్రీకాకుళంలో సురాజ్య దీక్ష



కరీంనగర్‌లో సురాజ్య దీక్ష

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక డిశంబర్ 16-31, 2012

సంపుటి - 3 సంచిక - 24

## లోపలి పేజీల్లో...

ప్రపంచ తెలుగు మహాసభలు........................ 5
మాతృభాషా తిరస్కారం............................. 6
జన చేతన కోసమే దీక్ష.............................. 7
సురాజ్య దీక్షకు, డిమాండ్లకు........................ 8
జన చైతన్య దీప్తిగా జేపీ సురాజ్య దీక్ష............. 9
ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యం: జేపీ..... 12
మంచి చదువుల కోసమే సురాజ్య ఉద్యమం: జేపీ...14
అంతం కాదిది ఆరంభం............................. 16
సందేశాత్మక చిత్రాలు తీయాలనే ఉంది........... 19
యువతకు స్ఫూర్తినిచ్చిన సురాజ్య ఉద్యమం..... 20
మొగమాటం లేని విమర్శకుడు..................... 23
లోక్‌సత్తా పార్టీలో సభ్యులుగా చేరండి........... 24
సురాజ్య ఉద్యమ వార్తలు............................ 27

## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **జ్యోతి తాటి**
ఫొటోలు : **ఎన్. సంజీవ్ కుమార్**

# ప్రపంచ తెలుగు మహాసభలు

## స్వోత్కర్షలు తగ్గించి సత్ఫలితాలు సాధించాలి

### సంపాదకీయం

నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు తిరుపతిలో జరుగనున్నాయి. 22 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ సభలకు చాలా ప్రాధాన్యత వుంది. ఈ కాలంలో ప్రపంచం పెనుమార్పులకు గురైంది. ప్రపంచీకరణ, సరళీకరణలు దేశాల ఎల్లలను చెరిపేసి సరిహద్దులు దాటిన నివాసాలను పెంచింది. జన జీవితాలను అంతర్జాలం వేగవంతం చేసింది. కొత్త అవకాశాలు అందుబాటులోకొచ్చాయి. కొత్త అవరోధాలు తలెత్తాయి. ఇవి భాషా సంస్కృతుల మీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అందుకే ఈ సభలకు భాషాపరంగా ఎంతో ప్రాధాన్యత వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో దీనికి తోడు ఒక ప్రత్యేక పరిస్థితి, అనిశ్చితి వుంది. ఇది భవిష్యత్తులో ఒకే రాష్ట్రంగా వున్నా, పలు రాష్ట్రాలుగా మారినా భాషా పునాది ఒకటిగానే వుంటుంది. అందుచేత తెలుగు భాష, సంస్కృతీ వికాసాలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడంలో ఎలాంటి వివాదాలకు తావు వుండకూడదు. అందుకు తగిన దూరదృష్టినీ, సంయమనాన్ని అందరూ పాటించాలి.

ఈ ప్రపంచ తెలుగు మహాసభల ముందున్న కొన్ని తక్షణ సమస్యల మీద అందరూ దృష్టి పెట్టాలి. ఈ సమస్యలు అందరికీ తెలిసినవే కాని ఆలస్యం కావడంతో జటిలమౌతున్న సమస్యలు.

మొదటిది ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ దేశాలలో, వివిధ రాష్ట్రాలలో నివాసం వుంటున్న తెలుగు ప్రజల మాతృభాష అవసరాలను తీర్చడం. వారి పిల్లలు తెలుగు నేర్చుకోడానికి, సాహితీ సాంస్కృతిక వారసత్వాన్ని అందిపుచ్చుకోడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చెయ్యాలి. తగిన సంఖ్యలో పిల్లలున్న చోట ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలు అందించడం, పిల్లలకు , పెద్దలకు తగిన గ్రంధాలయాల ఏర్పాటు, సాంస్కృతిక కార్యకలాపాలకు తగిన ప్రోత్సాహం ఇచ్చే విధంగా ప్రభుత్వం తక్షణమే ఒక విధాన ప్రకటన చెయ్యాలి.

రాష్ట్రంలో అనేక ప్రాంతాల మాండలికాలు విస్తారంగా వున్నాయి. అన్నీ రకాల మాండలికాలను ఇముడ్చుకుని తెలుగు భాష పరిపుష్టం కావాలి. తక్షణం సమానార్ధక మాండలిక పదకోశాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలి. మాండలిక సాహిత్య ప్రచురణకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, అవి అన్ని ప్రాంతాలలో లభ్యం కావడానికి గ్రంధాలయాలకు అందించే ఏర్పాట్లు జరగాలి. ప్రాచీన సాహితీసంపద పరిరక్షణలో భాగంగా జానపదకళలు అంతరించి పోకుండా చర్యలు తీసుకోవాలి.

మరో అంశం పాలనలో తెలుగు. ప్రజల వద్దకు పాలన అంటే ప్రజల భాషలో పాలన వుండడం తప్పనిసరి కావాలి. ప్రభుత్వశాఖల వెబ్‌సైట్లు, ప్రజా సంబంధాలు గల శాఖల కార్యకలాపాలు తెలుగులో జరిగే ఏర్పాట్లకు నిర్దిష్ట గడువుతో కూడిన హామీని ప్రభుత్వం ప్రకటించాలి.

అంతర్జాతీయ భాషలతో సరితూగేలాగ. అంతర్జాలంలో తెలుగు వినియోగానికి తగిన పరిశోధనల్ని వేగవంతం చెయ్యాలి. అంతర్జాలంలో తెలుగు సాహితీ సంపదను అందుబాటులో వుంచాలి. ఆధునిక అవసరాలకు తగినట్లుగా తెలుగుభాష అభివృద్ధికి కొత్త పదాల రూపకల్పన జరగాలి. అనువాదాలు అర్థంకాని విన్యాసాలు కాకుండా వాడుకభాషలో వుండాలి.

అన్ని ప్రాథమిక పాఠశాలలలో తెలుగు బోధన జరిపించాలి. ఇతర భాషలు నేర్చుకోడానికి ప్రోత్సహించాలి

ఇవి కొన్ని తక్షణ చర్యలు. వీటిపై ప్రభుత్వం వెంటనే స్పందించేలా ప్రపంచ మహాసభలు తగిన చర్చలు, కార్యాచరణ రూపొందిస్తుందని ఆశిద్దాం. ■




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ఫ్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం.13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

***ఫోన్ నంబర్లు :***
***040- 23311817, 23311819,***
***23311820, 23312829***
***ఫ్యాక్స్ : 040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తాటైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

### తిరుపతిలో డిసెంబర్ 27, 28, 29 తేదీలలో

# ప్రపంచ తెలుగు మహాసభలు

## ఆశయాల ప్రకటన

- వైభవోపేతమైన మన తెలుగుజాతి భాష, సంస్కృతులపై నేటి బాలలకు, యువతరానికి, ఆసక్తిని, అభినివేశాన్ని కల్పించేలా కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయడం. భావితరానికి తెలుగు సంస్కృతిని సమగ్రంగా అందించేలా కృషి చేయడం.
- ప్రపంచీకరణ నేపథ్యంలో విదేశాలలో, మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో నేలనాలుగు చెరగుల ఉన్న తెలుగు వారిలో భావ సమైక్యాన్ని కలిగించేలా, వారందరిని ఒక వేదికపై చేర్చి తెలుగు భాషాసంస్కృతులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను చర్చించి పరిష్కారాలు కనుగొనడం.
- తెలుగు భాషను ప్రముఖ ప్రపంచ భాషలలో సరితూగేలా అంతర్జాలంలో (ఇంటర్‌నెట్) ఉపయోగించేలా అన్ని చర్యలు చేపట్టడం.
- తెలుగును పాలన, బోధన, ప్రసారమాధ్యమ భాషగా సమర్థంగా వినియోగించే అన్ని చర్యలు తీసుకోవడం.
- తెలుగు వారికి శతాధిక జానపద, సంప్రదాయ కళారూపాలున్నాయి. వాటన్నింటి పరిరక్షణ, ప్రదర్శనలకు అవకాశం కల్పించి, అవి ప్రచారం పొందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం.
- వేల యేండ్ల చరిత్ర గల తెలుగుజాతిపై గతంలో జరిగిన పరిశోధనలు ఒకచోట చేర్చి, పరిశీలించి, ఇంకా పరిశోధించవలసిన అంశాలను గుర్తించి, పరిశోధకులను ప్రోత్సహించడం. తెలుగు జాతి ప్రాచీనతను, ప్రశస్తులను వెలుగులోకి తేవడం.
- తెలుగు జాతి సాహిత్య సాంస్కృతిక చరిత్రపై సమగ్రమైన గ్రంథాలను ప్రచురించడం, తెలుగు భాషానిఘంటువులను పరిపుష్టం చేయడం, నూతన పారిభాషికాపదాలు తయారు చేయడం.
- తెలుగు భాషను అభ్యసించేవారికి ఆకర్షణీయమైన పాఠ్యగ్రంథాలు, బోధనోపకరణాలు సరళమైన సులభశైలిలో తయారుచేసి వినియోగించేలా చర్యలు తీసుకోవడం.
- తెలుగు నేలపై గల చారిత్రిక, ఆధ్యాత్మిక స్థలాలకు, పర్యాటక కేంద్రాలకు తగిన ప్రాచుర్యం కల్పించడం. ■

## తెలుగును కాపాడుకుందాం

### అఖిలపక్షంలో పార్టీల ఉద్ఘాటన




సచివాలయంలో సీఎంతో సమావేశానికి హాజరై వస్తున్న భాజపా నేత కిషన్‌రెడ్డి, లోక్‌సత్తా నేత డీవీవీఎస్ వర్మ తదితరులు

## ప్రపంచ తెలుగు మహాసభలు

మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు 1975 ఏప్రిల్ 12 నుండి 18వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగాయి.

రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు 1981 ఏప్రిల్ 14 నుంచి 18 వరకు మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగాయి.

మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు మారిషస్‌లో 1990 డిసెంబర్ 10 నుండి 13 వరకు జరిగాయి.



# మాతృభాషా తిరస్కారం మాతృదేవీ తిరస్కారం

ప్రపంచతెలుగు మహాసభలు

- డా॥ సి. నారాయణ రెడ్డి

**ఒక భాష మనుగడ పరిపాలనా భాషగా ఉంటేనే సాధ్యమా? తెలుగు అధికార భాషైనా జాలి పడవలసిన స్థితికి ఎందుకు వచ్చింది?**

రాజభాషగా ఉండడానికి, భాష మనుగడ సాగించడానికి సంబంధం లేదు. అయినా జన వ్యవహారంలో తెలుగు భాష పరిస్థితి దయనీయమే. వ్యవహారంలో సగానికి సగం ఇంగ్లిష్ పదాలే. విద్యావంతులు, సాహిత్యజ్ఞులు, ప్రముఖులు ఇంగ్లిష్‌లోనే సంభాషించుకుంటున్నారు. ప్రాచుర్యం ఉన్న తెలుగు పదాలను విడిచిపెట్టి, వాటికి బదులు ఇంగ్లిష్ పదాలను ఉపయోగిస్తున్నారు. ఈ ధోరణి మితిమీరింది. నిత్య వ్యవహారాలలో ఇంగ్లిష్ స్వారీ గురించి ముఖ్యమంత్రి గారికి మేం ఒక వినతిపత్రం ఇచ్చాం.

**తెలుగు అదృశ్యమయ్యే దశలో ఉందంటూ వస్తున్న మాటలలో నిజమెంత? నిజమైతే ఆ ప్రభావం వర్తమానం, భవిష్యత్ రచనల మీద ఎలా ఉంటుంది?**

జన వ్యవహారంలో తెలుగు ఎదుర్కొంటున్న దుర్దశ సాహిత్యంలో లేదు. వ్యవహారిక భాష వేరు. సాహిత్యం వేరు. సాహిత్యపరమైన భాష సంతృప్తికరంగానే ఉంది. వచన కవిత్వం బాగుంటున్నది. కానీ ప్రసార భాష నిరాశ కలిగిస్తున్నది. ఛానెళ్లలో 'ఇప్పుడొక స్మాల్ బ్రేక్' అంటున్నారు. 'ఇప్పుడొక స్వల్ప విరామం అనొచ్చు కదా! ఇన్ని ఛానెళ్లలో ఒకటో రెండో ఇలా అంటున్నా, ఎక్కువ ఛానెళ్లు 'బ్రేకు' లేస్తున్నాయి. పత్రికా రచయితలు కూడా తెలుగు మహాసభల మీద మీ 'ఒపినియన్' కావాలంటున్నారు. 'అభిప్రాయం' అన్నమాట లేదా!? వంటావార్పు కార్యక్రమాలు మరీ వింతగా ఉంటాయి. 'వెజిటబుల్స్ తీసుకుని, పీస్‌లు పీస్‌లుగా కట్‌చేసి, ఆయిల్‌లో ఫ్రై చేయాలి. అప్పుడొచ్చే రుచి సూపర్బ్' ఇదీ ధోరణి.

**జన వ్యవహారంలో తెలుగును నిలబెట్టుకోవడానికి మార్గాలేమిటి?**

ప్రతి నాగరికదేశం తన మాతృభాషలోనే మాట్లాడుతుంది. (Every civilized Nation speaks in their own mother tongue) అంటాడు డబ్ల్యు బి.యేట్స్ మహాకవి. గాంధీజీ ఒక సందర్భంలో అన్న మాటనే ఇలా అంటున్నాను నేను. 'మాతృభాషా తిరస్కారం, మాతృదేవీ తిరస్కారం' ఒక సమాజంలో మాతృభాష స్థానం ఏమిటో ఇవి చెబుతాయి. ఇప్పుడు జన వ్యవహారంలో ఇంగ్లిష్ ఎక్కువ వినపడుతోంది. అయినా అది ప్రజల భాష కాబోదు. పదోతరగతి వరకైనా తెలుగును బోధనా మాధ్యమంగా పెట్టాలని వాదించేవారు ఉన్నారు. కానీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు విస్తరించాక పరిస్థితి తిరగబడింది. విద్యార్థి దశలోనే ఇంగ్లిష్‌కు ఇంత ప్రాధాన్యం ఇస్తే, వ్యవహార దశలో అదింకా పెరుగుతుంది.. ఈ నేపథ్యంతో యేట్స్ వ్యాఖ్యను పరిశీలిస్తే మాతృభాషకీ, మనకీ మధ్య దూరం ఎంతో అర్థమవుతుంది.

**ఈ స్థితి నుంచి భాష బయపడే అవకాశం ఉందా?**

ప్రస్తుతం తెలుగును నిర్బంధభాషగా చేయలేం. ఒక దశ వరకు పఠనీయ భాషగా ఉండేటట్లు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలుగును ఐచ్ఛికాంశంగా ప్రవేశపెడితే చాలునన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇది ప్రమాదకరమైనది. ఉన్నత పాఠశాల విద్య వరకు అనివార్యంగా బోధించాలి. నిజానికి ప్రభుత్వాలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. కానీ ఫలితాలు అందుకోలేక పోతున్నాయి.

**మాతృభాషా తిరస్కారం ఇక్కడేనా? మిగతా భారతీయ భాషల స్థితీ ఇంతేనా?**

హిందీ సహా, దక్షిణాది భాషలదీ అదే పరిస్థితి. కానీ కన్నడ భాష రక్షణకి వాళ్లు తీసుకుంటున్న జాగ్రత్తలు మెచ్చదగినవి. మాతృభాషను ఒక స్థాయి వరకు బోధన భాషగా నిలబెట్టడంలో అక్కడ శ్రద్ధ కనిపిస్తుంది. భాష దగ్గర తమిళులకు ముందు నుంచి స్పృహ ఉంది. తమిళనాడులో నామ ఫలకాలూ, దుకాణాల పేర్లూ, ఒక్క ఫలకం తెలుగులో లేవు. నేను అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పనిచేసినపుడు కనీసం 25 శాతం తెలుగులో ఉండేవి.

**ఈ వాతావరణంలో ప్రపంచ తెలుగు మహాసభలతో సాధించగలిగేది ఎంత?**

మారిషస్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు నేను వైస్ ఛాన్సలర్‌గా ఉన్నపుడు తెలుగు విశ్వవిద్యాలయం పక్షాన నిర్వహించాం. ఇప్పుడు తిరుపతిలో జరుగుతున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ యోచన ప్రశంసనీయమే. భాషకి అంతో ఇంతో మేలే కూడా. ప్రస్తుత వాతావరణంలో ఏ కొంత మేలు జరిగినా అదే పదివేలు.

ఇంటర్వ్యూ : **డా॥ గోపరాజు నారాయణరావు**

(సాక్షి సౌజన్యంతో.....)

# జన చేతన కోసమే దీక్ష

ప్రజలు అవినీతిని పట్టించుకోవడం లేదన్న వాదన వాస్తవం కాదని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ అన్నారు. ఎంత నష్టం జరుగుతుందో అవగాహన కల్పిస్తే అవినీతి గురించి ఆలోచిస్తారని తెలిపారు. బలమైన లోకాయుక్త చట్టం, ఆస్తుల జప్తు వంటి చర్యలతో అవినీతిని కట్టడి చేయడం సాధ్యమేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రూ॥లక్షన్నర కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజలకు చేరుతోంది. అరోవంతు మాత్రమేనని, మిగిలిన సొమ్ము గురించి అలోచన మొదలు కావల్సిన అవసరముందన్నారు. ఈ విషయాన్ని వివరించి, ప్రజల్ని చైతన్యం చేయడమే తన మూడు రోజుల దీక్ష లక్ష్యమని ఆయన వివరించారు. సురాజ్య ఉద్యమానికి పార్టీలకతీతంగా మద్దతు లభించిందని.. యువత, వివిధ వర్గాల నుంచి దీక్షకు స్వచందంగా మద్దతు లభిస్తోందని చెప్పారు. దేశంలో మార్పుకోసం చేపట్టిన ఈ ఉద్యమంలో ఎలాంటి తుది గడువులు లేవని, ఇది ప్రభుత్వంపై దండయాత్ర కాదని స్పష్టంచేశారు. డిసెంబర్ 5,తేదీ నుండి 7వ తేదీ వరకు ఇందిరాపార్కువద్ద మూడురోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్న నేపథ్యంలో జేపీ 'ఈనాడు- ఈటీవికీ' ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

**సురాజ్య ఉద్యమ లక్ష్యాలు ఏంటి... వీటినెలా సాధిస్తారు?**

రూ॥ లక్షన్నర కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజలకు అందుతోంది రూ॥25 వేల కోట్లే. మిగిలిన డబ్బు ఏమవుతుందో ప్రశ్నించేలా ప్రజల్ని చైతన్యవంతం చేయడమే మా ప్రధాన లక్ష్యం. జంషేడ్‌పూర్ నగరంలో తలసరి రూ॥2 వేల ఖర్చుతో మెరుగైన మౌలిక సదుపాయాలు అందుతున్నాయి. మన రాష్ట్రంలో రూ॥17-18 వేలు ఖర్చవుతున్నా సదుపాయాలు సక్రమంగా అందడం లేదు. ఈ పరిస్థితి మారాలి.

- రాష్ట్ర బడ్జెట్ నుంచి 10శాతం నిధుల్ని స్థానిక సంస్థలకు నేరుగా అందించడం...
- కోరలు పీకిన పాములా ఫ్యాన్, ఫ్యాన్ కే పరిమితమైన లోకాయుక్త స్థానంలో... ఏసీబీని, ప్రాసిక్యూషన్ అధికారాలతో అవినీతిని అంతం చేసే బలమైన లోకాయుక్త చట్టం తేవడం...
- ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అస్కారం లేకుండా, సకాలంలో పనులు జరిగేలా.. అలస్యం అయితే ప్రజలకు పరిహారం చెల్లించే పౌరసేవల హక్కుకు చట్టబద్ధత కల్పించి ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం అందించడం... సురాజ్య ఉద్యమ లక్ష్యాలు.

**రూ॥వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు, జరిగినా అక్రమాలపై సీబీఐ నిర్ధరణలున్నా ప్రజలు అలాంటి వారిని ఎన్నికల్లో గెలిపించడానికి కారణాలు ఏంటి?**

అవినీతి విషయంలో అన్ని పార్టీలు ఒక్కటే అన్న భావన ప్రజల్లో ఉంది. ఎక్కువ, తక్కువ అన్న తేడాల్ని పట్టించుకోవడం లేదు. జనానికి తాత్కాలికంగా తాయిలాలు అందిస్తూ గెలుపొందుతున్నారు. వైఎస్ హయాంలో... కొన్ని పథకాల వల్ల ప్రయోజనం జరిగిందన్న భావన ప్రజల్లో ఉంది. రావల్సిందాంట్లో కాసింత దక్కినందుకే తృప్తి పడుతున్నారు. బడ్జెట్‌లో మిగిలిన రూ॥లక్షా 25 వేల కోట్ల సొమ్ము ఏమైందన్న విషయం గురించి ఆలోచించలేదు. ప్రభుత్వం వెచ్చిస్తున్న ప్రతి రూ॥100లో ప్రజలకు రూ॥15 మాత్రమే అందుతోంది. మిగిలిన రూ॥85 గురించి ప్రజల్లో అవగాహన పెరగాలి.

**ఇప్పటి వరకు నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశాల ఫలితాలేంటి? ఉద్యమానికి ఏ మేరకు మద్దతు లభించింది.**

కొంత మంది రూ॥కోట్లు ఖర్చుచేస్తూ జనాన్ని తరలించి తమ యాత్రలకు ప్రజల అదరణ ఉన్నట్లు చూపుతున్నారు. సురాజ్య ఉద్యమంపై ప్రజల్లో చర్చ మొదలైంది. యువత, స్వచ్ఛంద సంస్థల నుంచి ఉద్యమానికి మంచి స్పందన వస్తోంది. ఇది ఉద్యమంలో తొలిదశ మాత్రమే. లక్ష మంది యువతకు శిక్షణనిచ్చి వారిని గ్రామాలు, పట్టణాలకు పంపించి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తాం.

**ఉద్యమానికి పార్టీల మద్దతు ఎలా ఉంది...**

పార్టీలకతీతంగా ప్రారంభించిన ఉద్యమం ఇది. సంఘీభావంగా ఉద్యమంలో పాల్గొంటామని అన్ని పార్టీలు

# సురాజ్య దీక్షకు, డిమాండ్లకు

## కాంగ్రెస్, తెదేపా, వైకాపా, తెరాస, బీజేపీ, సీపీఐ మద్దతు

పార్టీ రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న సురాజ్య ఉద్యమం డిమాండ్లకు, ఆ డిమాండ్లపై ప్రజలను చైతన్యపరిచి సమీకరించేందుకు ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో సురాజ్య సారథ్య సంఘ సభ్యులు డిసెంబర్ 5,6,7 తేదీలలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద జరపనున్న నిరాహారదీక్షకు కాంగ్రెస్, తెదేపా, వైకాపా, తెరాస, బీజేపీ, సీపీఐ సోమవారం సంఘీభావాన్ని ప్రకటించాయి.

రాష్ట్రంలో అవినీతి నిరోధానికి బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల కొత్త లోకాయుక్త ఏర్పాటు– పౌరసేవల హక్కు చట్టం, ప్రజలకు వారు నివసించే చోట మంచి వసతుల కోసం రాష్ట్రబడ్జెట్‌లో 10శాతం నేరుగా మునిసిపాలిటీలకు, పంచాయతీలకు కేటాయించటం, వివక్షలేకుండా అందరికీ ఎదిగే, తలెత్తుకు బతికే అవకాశాల కోసం అందరికీ మంచిప్రమాణాల విద్య, ఆరోగ్యం అందించటం– అనే సురాజ్య ప్రాథమిక డిమాండ్లపై సురాజ్య జనచైతన్య నిరాహార దీక్షను జేపీ, ఇతర ఉద్యమ సారథ్య సంఘ సభ్యులు చేపడుతున్నారు.

సురాజ్య ఎజెండాకు పూర్తి మద్దతునిస్తున్నామని, దీక్షలో కూడా పాలుపంచుకుంటామని, దీక్ష సమయంలో జిల్లాలలో జరిగే సురాజ్య కార్యక్రమాలకు కూడా తమ జిల్లా శాఖలు సంఘీభావం తెలుపుతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ చెప్పారు. సురాజ్య డిమాండ్లకు సూత్రప్రాయ మద్దతునిస్తున్నామని, ప్రభుత్వం వీటిని పరిశీలించి సాధ్యమైనంత మేర నెరవేర్చేలా కృషి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు, మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. సురాజ్య డిమాండ్లకు, దీక్షకు వైకాపా గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయలక్ష్మి సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరుపున సురాజ్యకు, ఉద్యమ సంఘం దీక్షకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నామని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు తెలిపారు. అధికార వికేంద్రీకరణకు ఇప్పటికే ఆలస్యమైందని, సురాజ్యకు సంపూర్ణ మద్దతునిస్తున్నామని టీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర రావు చెప్పారు. సురాజ్య డిమాండ్లను ఆహ్వానిస్తున్నామని, దీక్షకు మద్దతునిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి కూడా సురాజ్య ఉద్యమానికి, దీక్షకు మద్దతు తెలిపారు. సీపీఎం రాష్ట్రనేతలను కూడా ఈరోజు కలుస్తామని, మిగిలిన రాజకీయ పార్టీలను సైతం కలిసి సురాజ్య డిమాండ్లకు, దీక్షకు మద్దతు కోరతామని సారథ్య సంఘం సభ్యులు తెలిపారు.

వివిధ రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరిన బృందంలో సురాజ్య సారథ్య సంఘం సభ్యులు చెన్నమనేని రాజేశ్వరరావు, కాకి మాధవరావు, కె. పద్మనాభయ్య, డా॥ రావు చెలికాని, రామకృష్ణం రాజు, కె. శ్రీనివాసరెడ్డి, టి.ఎల్ నరసింహారావు, డి.వి.వి.ఎస్ వర్మ, సురాజ్య దీక్ష సమన్వయకర్త కటారి శ్రీనివాసరావు ఉన్నారు. ■

ముందుకు వచ్చాయి. ఆయా పార్టీల నేతలు దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వస్తామని చెప్పారు.

**మూడు రోజుల దీక్ష ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు...**

సురాజ్య ఉద్యమంలో తిట్లు, దూషణలు, బెదిరింపులుండవు. తుది గడువులు లేవు. ప్రభుత్వంపై దండయాత్ర కాదు ఇది. ప్రశాంతంగా దీక్ష నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తాం. బలమైన లోకాయుక్త చట్టం, స్థానిక సంస్థలకు 10 శాతం నిధులు, పౌరసేవల హక్కుల చట్టం అవశ్యతకతను, వ్యవస్థను మార్చే ఆలోచనను ప్రజల్లో రేకెత్తిస్తాం.

**అన్నాహజారే, కేజ్రీవాల్ దీక్షలు చేస్తున్నారు... ఇక్కడ మీరు చేపట్టారు.. వీటి మధ్యపోలిక ఉందా?**

అందరి లక్ష్యాలూ ఒకటే. కానీ, పోరాటం చేసే తీరులో తేడాలు ఫలితాలపై ప్రభావం చూపుతాయి. హజారే, కేజ్రివాల్ పోరాటంతో బలమైన లోకాయుక్తకు బీజం పడినా... ఉద్యమంలో గొడవల కారణంగా రాష్ట్రాల్లో లోకాయుక్త ఏర్పాటును కేంద్ర చట్టం నుంచి తీసేశారు. లోక్‌సత్తా ఇందుకు భిన్నంగా ఫలితాలు సాధించేలా నిర్మాణాత్మకంగా ఉద్యమిస్తుంది. ■

# జన చైతన్యదీప్తిగా జేపీ సురాజ్య దీక్ష

- బండారు రామ్మోహన్‌రావు

డిసెంబర్ 5, 2012వ తేదీన ఉదయం 8.00గంట లౌతుంది. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌ముందర ధర్నాచౌక్ కొత్తశోభను సంతరించుకుంది. ఇందులో ప్రత్యేకత ఏముందీ అంటే "అలుగుటయే ఎరుంగని అజాతశతృవు అలిగిననాడు" అన్నట్లు ప్రజాస్వామ్యంలో లోపాలుంటే మరింత ప్రజాస్వామ్యమే సరైన మందు అనే డా॥జయప్రకాష్‌నారాయణ్ గారు తన జీవితంలో, ఉద్యమ బాటలో మొదటిసారి మూడురోజుల నిరాహారదీక్షకు కూర్చోవడమే కాకుండా దీనికి మరోక ప్రత్యేకతుంది. ఈ దీక్షకి నిరాహార దీక్ష అని పేరు పెట్టకుండా జన చైతన్య దీక్ష అనే పేరును పెట్టడమే. 'జనం తలుచుకుంటే కానిదేముంది' అనే స్ఫూర్తితో ఆ జనమే పట్టించుకోకపోతే జరగాల్సిన మంచికూడా చెడై కూర్చుంటుందనీ ఆలోచనతో ఈ దీక్షను సురాజ్యఉద్యమం చేపట్టింది.

ఆనాడు గాంధీగారు కూడా ఆనాటి కార్మికుల చైతన్యమే లక్ష్యంగా తన కడుపు మాడ్చుకుని నిజాన్ని వారికి అర్థమయ్యేలా చేశారు. అలాగే 'అవినీతిగురించి, పాలన గురించి, ప్రజల జీవితాల గురించీ అందరూ మాట్లాడతారు కానీ ఎవరూ పట్టించుకోరు' అన్నచందాన ప్రజలు ఎవరిదారిన వారు పోతుంటే నిత్యజీవిత సంగ్రామంలో పడి పట్టించుకోవడం మానేసినా ఫరవాలేదు. కానీ "ఇదిమారదు... మారాలంటే మరో మహాత్మాగాంధీనో, భగత్‌సింగో రావాలి. వారు వచ్చినా... 'చచ్చినా ఈ వ్యవస్థ మారదనే' సినిసిజం లోనే ప్రజలు వెళ్ళిపోతే... అవినీతి గురించి 'ఎవరు తినలేదండీ' అనే నిర్వేదం వలకబోస్తే దేవుడా రక్షించు నా దేశాన్ని, నా ప్రజలను అని దేవుడి మీద భారం వేసి ఊరుకోవడం కాదు, ప్రజలకు అర్థం కాకపోతే మళ్ళీ మళ్ళీ చెప్పాలి... వారికర్థం అయ్యేదాకా అనే మాటలే ఈ దీక్షకు స్ఫూర్తి.

ఇందిరాపార్కు చౌరస్తా నుండి అల్లంతదూరంలో సురాజ్యవేదిక కనిపిస్తుంది. మర్యాదకు, లోతైన ఆలోచనకు, స్వచ్ఛమైన స్ఫూర్తికి నిదర్శనంగా సురాజ్య జనచైతన్యదీక్ష వేదిక



విశాలంగా, సముద్రపు నీలపు రంగులో సురాజ్యదీక్ష బ్యానర్ వెనకాల కట్టి వుంది. శ్వేతవర్ణంలో ముందర విశాలమైన టెంట్లు టెంట్లు, కింద ఆకుపచ్చని తివాచీ- మధ్యన రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతూ ఎర్ర తివాచి వేదిక ప్రారంభం నుండి, వేదికచివరి వరకూ... ధర్నాచౌక్ ఇరువైపులా చెట్లకూ, విద్యుత్ స్థంభాలకు, చివరికి నీళ్ళు, కొబ్బరికాయలు అమ్ముకునే చిల్లరవర్తకుల తోపుడు బళ్ళకూ జాతీయ జెండాలు కట్టివున్నాయి. తెల్లటి సైడ్‌వాల్స్ పై కూడా జాతీయజెండాలు మూడు రంగులు ప్రజాస్వామ్యసౌధానికి మూలస్తంభాల్లాగా కనపడుతున్నాయి.

సురాజ్యఉద్యమ వలంటీర్లు సురాజ్య టీషర్టులు వేసుకుని **'ఒక్కడైతే వొంటరే-ఒక్కటైతే ఉప్పెనే'** అనే మాటను నిజంచేస్తూ- జెండాలు, బ్యానర్లు కడుతూ హడావుడి చేస్తున్నారు. వేదిక ప్రారంభంలో సురాజ్య ఎగ్జిబిషన్- దాని ఎదురుగా మీడియా సహకారానికి మీడియా రూం, ఇలా ఏర్పాట్లన్ని పగడ్బందీగా జరిగాయి.

పది గంటలకల్లా మెల్లమెల్లగా జనం పెరుగుతున్నారు. చారిత్రాత్మక సురాజ్య ఉద్యమ దీక్షలో తామూ పాలుపంచుకొని అందులో భాగం కావాలని యువత, మహిళలు, సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని అన్ని వర్గాలు, కులాలు, అందరూ జమవుతున్నారు.

దీక్షా సమయం అసన్నమైంది సురాజ్యఉద్యమ రథసారధి డా॥జయప్రకాష్‌నారాయణ్ ఇందిరాపార్కు చౌరస్తాలో నల్లప్యాంటు, తెల్లషర్ట్‌తో కారుదిగగానే సురాజ్యఉద్యమ కార్యకర్తలు పెద్దపెట్టున జాతీయజెండాలతో స్వాగతం పలుకుతూ ఉద్యమ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా దీక్షాస్థలికి వారిని తీసుకువచ్చారు. జేపీ వేదిక వద్దకు చేరగానే లోక్‌సత్తా ఉద్యమ సంస్థ కార్యకర్తలు, ఈ పదహారేళ్ళ ఉద్యమాల్లో కలసివచ్చి చేయిచేయీ కలిపి, కదంతొక్కిన సహచరులు ఎందరినో ఆప్యాయంగా పలకరిస్తూ జేపీ ముందుకు సాగారు. చిరునవ్వులు, ఆలింగనాలు, అనుభూతులు... ఎన్నెన్నో. కార్యక్రమం ప్రారంభానికి ముందు సురాజ్య ఎగ్జిబిషన్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు ప్రారంభించారు. పక్కనే వివిధ పార్టీల నాయకులు సురాజ్య ఉద్యమ కార్యకర్తలతో ఎగ్జిబిషన్ సారాంశాల్ని, విశేషాలను సురాజ్య ఉద్యమ కార్యకర్త బండారు రామ్మోహన్‌రావు వారికి వివరించారు.

**స్వాహారాజ్యంలో అన్నీపాములే...**
**సురాజ్యంలో అన్నీ నిచ్చేనలే....**

సురాజ్య ఎగ్జిబిషన్‌లో మొదటి స్లైడ్ స్వాహారాజ్యంలో అన్నీ పాములే ఎలా వుంటాయో, సురాజ్యంలో అన్నీ నిచ్చేనలే ఎలా వుంటాయో వివరించడంతో మొదలవుతుంది. ఆ తర్వాత ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మన ఊళ్లో మంచివసతులు, ధన రాజకీయం, ఓటు రాజకీయం, అవినీతి అభివృద్ధి, ఎన్నికల సంస్కరణలు పాలనా సంస్కారణలు, రాజకీయ సంస్కరణలను వివరించే ఫొటోలతో ఎగ్జిబిషన్ అందరినీ ఆకర్షించింది. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 9 నుండి మొదలైన డిసెంబర్ 9తో ముగిసే సురాజ్యఉద్యమంలో చేపట్టిన రౌండ్‌టేబుల్ సమావేశాలు, ప్రజాకౌన్సిల్స్, విద్యార్థుల సురాజ్య ర్యాలీలు, సమావేశాల ఫొటోఎగ్జిబిషన్ సురాజ్య ఉద్యమ ప్రస్థానాన్ని కళ్ళకట్టినట్లు చూపించింది. దీక్షకు హాజరైన ప్రతీ రాజకీయ పార్టీ నాయకులూ, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు మొదట ఈ ఎగ్జిబిషన్ చూసే సభాప్రాగణంలోకి అడుగుపెట్టారు. దీక్షలో వారి వారి ప్రసంగాలలో ఈ ఎగ్జిబిషన్‌ను ప్రస్తావించకుండా వుండలేకపోయారు. వారిని ప్రభావితం చేసిన ఎగ్జిబిషన్‌లోని అంశాలతోనే తమ ప్రసంగాన్ని మొదలుపెట్టడమో పూర్తిచేయడమో చేశారు.

## దీక్ష ప్రారంభం

సరిగ్గా ఉదయం 11.00 గంటలకు డా॥జేపీ జనచైతన్య దీక్షకు ఉపక్రమించారు. రాజకీయ దురంధరుడు, విప్లవపోరాట యోధుడు, కమ్యూనిస్టు గుణదీపికలా భావించే చెన్నమనేని రాజేశ్వరరావు జేపీకి నూలుదండ వేసి దీక్షను ప్రారంభింప చేశారు. జేపీ సారధ్యంలో సురాజ్య ఉద్యమ సభ్యులు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుండి రాజకీయపార్టీలే కాదు, రైతుసంఘాల నాయకులు, స్వచ్ఛందసంస్థలు, విద్యార్థి, కార్మిక సంఘాల నేతలు, ప్రతినిధులు తరలివచ్చారు. ఈ దీక్ష వ్యక్తులకు, పార్టీలకు, కులాలకీ వ్యతిరేకం కాదని కేవలం జనచైతన్యం కోసమేనని డా॥జేపీ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. సురాజ్య ఉద్యమ డిమాండ్లను మరోమారు ఏకరువుపెట్టారు. ఎఫ్.డి.ఐ.లు వుండాల వద్దా, నగదు బదిలీ అవసరమా-లేదా, సబ్సిడీలు కొనసాగించాలా..? వద్దా...? లాంటి పాక్షిక రాజకీయ అంశాలపై చర్చ కాకుండా ఈ సురాజ్య ఉద్యమ లక్ష్యాలు దీర్ఘకాలికమైనవని జేపీ వివరించారు. మౌలికమైన ఈ లక్ష్యాలతో మనమందరం కలసి పనిచేయాలని ఆయన పౌరసమాజాన్ని కోరారు. **"విషయ పరిజ్ఞానంతో సంఘటితంగా ఉద్యమిస్తే"**

తప్పక మన సురాజ్య కలలు సాకారమవుతాయని వేదిక మీద ప్రసంగించిన పెద్దలు సెలవిచ్చారు. సమాజమున్నంత సేపు సమస్యలు వుంటాయనీ మరింత మెరుగైన జీవితం కోసం రోజురోజుకూ మన లక్ష్యాలు, ఆశయాలు, పెంచుకుంటూ పోవాలని వారు పిలుపునిచ్చారు. ఒక్క చిటిక వేస్తే సమాజంలోని సమస్యలు క్షణంలో తొలగిపోవని, ఓర్పుతో, నేర్పుతో ఈ లక్ష్యాలను సాధించాలని వారు అన్నారు. నేటికీ, రేపటికీ తేడా వున్నట్లే మార్పు సహజమని కానీ ఆ మార్పు మరింత ప్రయోజనకరమైన మార్పు దిశగా ప్రయాణించాలని వారు అన్నారు. ఉద్యమ క్రమం ఎలా వుండాలంటే సమస్యలతోపాటు వాటి పరిష్కారాలవైపు ప్రజలను చైతన్యపరచాలనీ, భావప్రచారం తర్వాత ఆ లక్ష్యాల సాధనకై ఉద్యమం ఆ తర్వాత దాని అమలుకు ప్రజాస్వామీ కరణ అనే అంశాలను వక్తలు వివరించారు. మొదటిరోజు మొదలైన జనసంద్రం చివరివరకూ వరసగా మూడురోజులు కొనసాగింది. కళాశాలల, పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు జాతీయ జెండాలతో సురాజ్య ఉద్యమ నినాదాలతో కొన్ని వేలమంది ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దీక్ష శిబిరాన్ని సందర్శించి జేపీతో పాటు ఇతర సురాజ్య ఉద్యమకారులను అభినందించారు.

## సురాజ్య సత్యపీఠంపై.....

మూడు రోజుల దీక్ష ఆద్యంతం ఏదో మొక్కుబడిగా, నీరసంగా కాకుండా నిత్యనూతనంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. సురాజ్యఉద్యమ జనచైతన్యదీక్ష వేదిక అయిన 'సత్యపీఠం'పై ఎవరికీ వారు ఈ సురాజ్య సంగతులనే ప్రస్తావించారు. తమ మనసుల్లో గూడుకట్టుకున్న చైతన్యాన్ని దీప్తిలా వెలిగించారు. తాము ఇంతకాలం ఈ స్వాహారాజ్య విషయవలయమంలో ఎలా చిక్కిఉన్నామో వివరించారు. రోజూ పదుల సంఖ్యలో ప్రసంగించిన వక్తలందరూ సురాజ్య ఉద్యమాన్ని వేనోళ్ళ ప్రశంసించారు. లక్ష్యాల సాధనకు పార్టీలు, రాజకీయ సిద్ధాంతులకు అతీతంగా మద్దతునిస్తామని తెలిపారు. సురాజ్య సత్యపీఠంపై ఎక్కాక గుండెకవాటాలు తెరచుకోకుండా వుంటాయా అన్నట్లు వారినోటి నుండి అన్ని నిజాలే వచ్చాయి. **'ఇజాలుమరచి నిజాలను మాట్లాడించిన గొప్పదనం ఆ సత్యపీఠందే'.** మనం చెప్పే విషయాల్లో వాస్తవం వుంటే దానికి నిజాయితీ తోడైతే అ అంశానికి సమాజం మద్దతు వుంటుందనే దానికి ఇదే నిదర్శనం.

సురాజ్య దీక్షాస్థలి ఎప్పుడూ బోసిపోకుండా నిత్యచైతన్యంలా ప్రవాహంలా వచ్చేవారు, పోయేవారితో ఎప్పుడు నిండుగావుంది. సముద్రంలో ఒక అలవస్తే వెనక నుండి మరో అల నెట్టివేసినట్లు విద్యార్థినీ, విద్యార్థులు దీక్ష చేస్తున్న వారిని అభినందిస్తూ సాగిపోయారు. దీక్ష మొదలైన నాటినుండి సాగిన ఈ ప్రవాహం చలిలో నీరుగడ్డకట్టినట్లు మూడవ రోజు మధ్యాహ్నం దీక్షాస్థలి అంతా నిండిపోయి సురాజ్యదీక్ష ముగింపుకు సాక్షీభూతంలా నిలిచింది. **'అంతం కాదిది ఆరంభం'** అనే మాటకు జై కొడుతూ ఆ తరవాత కార్యాచరణకు వేదికై నిలిచింది. భవిష్యత్ కార్యాచరణను జేపీ ప్రకటించగానే సురాజ్య ఉద్యమ కార్యకర్తలలో ఉత్సాహం వెల్లివిరిసింది.

## పాటల పల్లవిలో సురాజ్య దీక్ష

పాటల పల్లవిలో సురాజ్య దీక్ష ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. ప్రజాగాయకులు వంగపండు ప్రసాద్, నిసార్, రసమయి బాలకిషన్ బృందాలతో పాటు సురాజ్య ఉద్యమ పాటలతో ప్రాంగణం మొత్తం హోరెత్తింది. ఆహుతులను పాటలు ఉర్రూతలూగించాయి. ఒక్కక్షణం ఖాళీలేకుండా ఉపన్యాసానికీ, ఉపన్యాసానికి మధ్యన ఈ పాటలహోరు జనాన్ని కదం తొక్కించాయి. **'ఎంతకాలం.. ఎంతకాలం...ఇలా'** అనే పాట జనాన్ని ఆవేశ పరచడమే కాదు, ఆలోచింపజేసింది. మూడు రోజులదీక్షలో డా॥జేపీ అసలు అలసిపోయినట్లే కనిపిచలేదు. రోజూ మామూలుగానే పిడికెడు ఆహారం మాత్రమే తినే జేపీ ఈ నిరాహార దీక్ష తన కొకలెక్కా...అన్నట్లు కనిపించారు. మూడు రోజులూ వచ్చిన అతిథులను ఎదురువెళ్ళి, ఆహ్వానించడం, తనను కలిసే విద్యార్థులను, యువతను వేదిక మీద నిలబడే సాదరంగా చేతులుకలపడం చేశారు. మీడియా ఇంటర్వ్యూలకైతే కొదవలేదు. పగలనక, రాత్రనక మీడియా వాళ్ళు ఇంటర్వ్యూలు అడిగితే కాదనకుండా వారికి సురాజ్య ఉద్యమ లక్ష్యాలను దీక్షాస్థలి నుండి వివరించారు. మొదలెట్టగానే "ఖంగుమనే" జేపీ కంఠం మూడురోజుల దీక్ష ముగిసిన సమయానికి కూడా అలాగే వుంది. మరింత ఉత్సాహంగా స్ఫూర్తి నింపేలా ఆయన ప్రసంగం కొనసాగింది. దీక్షతో ఈ ఉద్యమం 'అంతం కాదని.. ఇది ఆరంభం మాత్రమే'నని ప్రకటించడంతో ముగిసింది. ఆ స్ఫూర్తి మరువకముందే ఈ సిరా ఆరకముందే మనందరం సురాజ్య ఉద్యమ లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలి. అంతిమంగా ప్రజల నుంచే సురాజ్యం రావాలి. 'ఎవరోవస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోయేకంటే' మనమే దానికి నడుంబిగించాలి. ఇదే దీక్షా సంకల్పం- అదే లక్ష్యం. ■

# ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యం: జేపీ

సురాజ్య ఉద్యమ నేతలతో కలిసి జయప్రకాష్ నారాయణ్ సంకల్పించిన మూడురోజుల సురాజ్య జనచైతన్య నిరాహార దీక్ష డిసెంబర్ 5 ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ప్రారంభమైంది.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సురాజ్య ఉద్యమ స్టీరింగ్ కమిటీ సభ్యులు చెన్నమనేని రాజేశ్వర్‌రావు ఈ దీక్షలో పాల్గొంటున్న వారికి నూలుదండలు వేసి జన చైతన్య దీక్షను ప్రారంభించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ, సీపీఎం, టీఆర్ఎస్ నేతలు కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

**డిసెంబర్ 5 జన చైతన్య దీక్ష విశేషాలు**

### జేపీ ప్రసంగం

స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్లుదాటాక కూడా అవినీతి లేకుండా కనీస అవసరాలు అందించే వ్యవస్థల కోసం దేహీ అనే దుస్థితి నెలకొందని, అమాయకత్వంతో చేయిజాచే దైన్యంలో ఉన్న ప్రజలను వాళ్ల శక్తిని తెలుసుకునేలా చైతన్యవంతుల్ని చేసేందుకే సురాజ్య నిరాహారదీక్ష చేపట్టామని సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్‌నారాయణ్ అన్నారు. "సమస్యకు మూలం రాజకీయ వ్యవస్థలోకన్నా సమాజంలోనే ఉంది. అందుకే సురాజ్య నిరాహారదీక్ష రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో వ్యతిరేకంగా కాదు, ఇది వ్యవస్థలో మార్పునకు మూలవిరాట్టులైన జనంలో చైతన్యం కోసమే. ప్రజలలోని నిరాశను, అమాయకత్వాన్ని, దైన్యాన్ని పారదోలి మార్పు కోసం వారిని కార్యదీక్షాపరుల్ని చేసేందుకే" అని జేపీ ప్రకటించారు.

"ప్రజలు తల్చుకుంటేనే ఏదైనా జరుగుతుంది. ప్రజలమద్దతుంటే ఏదీ విఫలమవదు. జనం తోడుగా రాకుండా ఏదీ విజయవంతమవదు" అని అబ్రహాం లింకన్ చెప్పిన మాటల్ని ఉటంకిస్తూ, ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యమవుతుందని జేపీ స్పష్టంచేశారు.

రాష్ట్రబడ్జెట్‌లో కేవలం 15 శాతం మేర ఉండే సంక్షేమపథకాల విషయంలో గొప్పలు చెప్పుకుంటూ ఒకరు రూ.2కు బియ్యం,మరొకరు రూ.1కి, మరొకరు ఫ్రీగా, ఇంకొకరు రూ.1 ఎదురు ఇస్తాం అని ప్రకటిస్తుంటే, జనం వాటి కోసం చేయిజాస్తూ మిగతా 85శాతం బడ్జెట్‌లో దోపిడీ గురించి ప్రజలు పట్టించుకోవటంలేదని అన్నారు.

"ఈవేళ రాష్ట్ర బడ్జెట్ 1లక్షా 50వేల కోట్లు. అందులో సంక్షేమపథకాలు 25,000 కోట్లు. మరి మిగిలిన 1లక్షా 25వేల కోట్ల మాటేమిటి? ప్రభుత్వం తన వంతు బాధ్యతగాచేపట్టాల్సిన విద్య, ఆరోగ్యం, శాంతిభద్రతల నిర్వహణ, చట్టబద్ధపాలన, రోడ్లు, రవాణా, విద్యుత్‌వంటి మౌలికవసతుల కల్పనలో ఘోరంగా విఫలమవుతున్నా మనం పట్టించుకోవటం లేదు. కనీసం చిన్నస్థలం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా, జనన ధృవపత్రం తెచ్చుకోవాలన్నా దుంపతెగే పరిస్థితి నెలకొంది. ఏ ఆఫీసుకు పోయినా లంచంలేకుండా కాగితం ముందుకు కదలదు. 15శాతం బడ్జెట్‌తో చేపడుతున్న తాయిలాల కార్యక్రమాలను చూసి మోసపోతూ 85శాతం బడ్జెట్ డబ్బు రాజకీయ, అధికారగణం అవినీతిబారిన పడుతున్నా చూడలేని స్థితిలోవున్న ప్రజలను ఆలోచింప చేసేందుకే సురాజ్యఉద్యమాన్ని చేపట్టాం" అని పేర్కొన్నారు.

"1. అవినీతి అంతానికి బలమైన లోకాయుక్తను ఏర్పాటుచేయాలి. కేవలం లోక్‌పాల్ లేదా లోకాయుక్త వంటి పేర్లు తగిలిస్తే చాలదు. మనరాష్ట్రంలోని లోకాయుక్తకు రంగు,రుచి, వాసన లేదు. అలాంటివాటి స్థానంలో బలమైన, స్వతంత్ర ప్రతిపత్తి గల లోకాయుక్తను ఏర్పాటుచేయాలి. ఏసీబీ, సీబీఐ వంటి దర్యాప్తుసంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి స్వతంత్ర ప్రాసిక్యూషన్‌ను ఏర్పాటుచేయాలి. సర్కారుకు శ్రమలేకుండా ఈ సమగ్రచర్యలతో ఈ చట్టాన్ని తయారుచేసి అందించాం.

2. పౌరులకు రోజువారీ పౌరసేవలన్నిటినీ ఒక హక్కుగా అందించేందుకు సిటిజన్స్ ఛార్టర్‌ని ఏర్పాటుచేయాలి. నిర్ణీత గడువులోగా ఆ సేవను అందించలేకపోతే గడువుదాటాక రోజుకు రూ. 250 పరిహారం చెల్లించాలి. ఈ చట్టాన్ని కూడా సురాజ్య కమిటీ తయారుచేసి ముఖ్యమంత్రికి అందించింది.

3. విద్య, ఆరోగ్య రంగాలను సమూలంగా ప్రక్షాళన చేసి

అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించేలా మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్యాన్ని అందించాలి.

4. స్థానిక ప్రభుత్వాలకు అధికారాన్ని బదిలీచేసి రాష్ట్ర బడ్జెట్ నిధులలో 10 శాతం నేరుగా అందిస్తే జంషెడ్‌పూర్‌లో రక్షిత తాగునీటిని ఇచ్చినట్టు మనం దాదాపు 90శాతం సేవల్ని ప్రజలకు వారి భాగస్వామ్యంతోనే అందించవచ్చు" అని జేపీ డిమాండ్ చేశారు.

వీటితోపాటు ఎన్నికల వ్యవస్థలో డబ్బు, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు ఎన్నికల సంస్కరణల్ని చేపట్టి దామాషా ఎన్నికల పద్ధతిని తీసుకురావాలని జేపీ అన్నారు. "ఈవేళ జమ్మూకాశ్మీర్‌లో కూడా ఓటుకు నోటు పంచుతున్నారని వార్తలు వస్తున్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్ ఓటుకు రూ.500 పంచితే, పీడీపీ రూ300 పంచిందని సమాచారం. ఓట్ల కొనుగోలు అక్కడ మొదలైందంటే ఇక ఆ రాష్ట్రం భారత్ నుంచి విడిపోదనే చెప్పేయొచ్చు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకూ వ్యాపించిన ఈ భ్రష్ట ఎన్నికల రాజకీయాన్ని మార్చేందుకు దామాషా ఎన్నికల వ్యవస్థను తేవాలి" అని జేపీ డిమాండ్ చేశారు.

యువతీయువకులు గ్రామాలకువెళ్లి అక్కడి విద్య, ఆరోగ్యం, స్థానిక స్వపరిపాలనపై అధ్యయనంచేయాలని జేపీ కోరారు. ఈ దిశగా కనీసం 1లక్షమంది యువతకు తగిన శిక్షణను సురాజ్య ఉద్యమం తర్వాతి దశలో భాగంగా అందిస్తామన్నారు.

మాజీ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కాకి మాధవరావు మాట్లాడుతూ, కేవలం నేతల మీద భారం వేసి ఎదురుచూడకుండా పౌరులు చొరవ తీసుకుంటే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. పౌర ఉద్యమాలు ఇటీవల పశ్చిమాసియాలో నియంతృత్వ పాలనను కూలదోసిన విషయాన్ని గుర్తుచేశారు. డా॥ జేపీలాంటి పౌరులు తీసుకున్న చొరవవల్లే సమాచారహక్కు చట్టం, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వివరాల వెల్లడి వంటి మార్పులు సాకారమయ్యాయన్నారు. సుపరిపాలన కోసం అన్నిరాజకీయ పార్టీలూ కలిసి ఒక మహోద్యమంగా కలిసిరావాలని కోరారు.

సీపీఎం నేత, మాజీ ఎంపీ మధు మాట్లాడుతూ, కనీసం దోమల్నికూడా పారదోలలేని దుస్థితిలో స్థానిక ప్రభుత్వాలున్నాయని, స్థానిక పాలనను సమూలంగా మెరుగుపరిచే సురాజ్య డిమాండ్లకు మద్దతు పలుకుతున్నామన్నారు.

ప్రజలు రాజకీయాలకు దూరంగా ఉండకుండా చైతన్యవంతంగా బాధ్యత తీసుకుంటేనే మార్పు సాధ్యమవుతుందని, సురాజ్య ఉద్యమానికి మనసావాచా మద్దతు తెలుపుతున్నామని బీజేపీ నేత డా॥ లక్ష్మణ్ అన్నారు.

బెయిల్ కోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టే స్థాయిలో రాజకీయ అవినీతి జరుగుతోందని, దీన్ని అరికట్టేందుకు సురాజ్య ఉద్యమం డిమాండ్ చేస్తున్నట్టు బలమైన అవినీతి నిరోధక వ్యవస్థ ఏర్పాటుచేయాలని సీపీఐ నేత రామకృష్ణ డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ నాగేశ్వర్ మాట్లాడుతూ, చదువు ద్వారా ఎదిగే అవకాశాలు ఈతరంలో మునుపెన్నడూలేని స్థాయిలో వున్నాయని, అందుకే సురాజ్య డిమాండ్ల సాధనకు అందరూ కలిసికట్టుగా కదలాలని అన్నారు.

టీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, తెల్లరేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డుల సంఖ్య పెరగటం అభివృద్ధి కాదని, అవి మాకొద్దు అని తమ కాళ్ల మీద తాము నిలబడే అభివృద్ధి నమూనా రావాలని అన్నారు. దొంగలను దొరలుగా చూపిస్తున్న వ్యవస్థ మారాలని, ఈ దిశగా మొదలైన సురాజ్య ఉద్యమం క్రమంగా గొప్ప ఉద్యమంగా ప్రజాదరణ పొందుతుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఎం. కోదండరెడ్డి, సెంటర్ ఫర్ మీడియాస్టడీస్ చీఫ్ భాస్కరరావు, అభ్యుదయ చిత్రాల దర్శకుడు ధవళ సత్యం తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు.

వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, ముఖ్యగా యువత, కళాశాల విద్యార్థులు మద్దతు తెలిపేందుకు జనచైతన్య దీక్షావేదికను సందర్శించారు. సురాజ్య కార్టూన్లు, చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్ ప్రధానాకర్షణగా నిలిచింది. వంగపండు ప్రసాదరావు, నిసార్, శ్రీకాంత్ బృందం ఆలపించిన సురాజ్య పాటలు ఉత్తేజాన్నివ్వగా, ఆహ్లాదకరంగా, స్ఫూర్తిదాయకంగా సురాజ్య జనచైతన్య నిరాహార దీక్ష తొలిరోజు ప్రారంభమైంది.

తొలిరోజు దీక్షలో జేపీతోపాటు కార్తీక్‌చంద్ర, శ్యాంసుందర్‌రెడ్డి, డి. సోమసుందర్ (ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షుడు), భాస్వంత్, ఎన్.కార్తీక్, ఇ.వంశీ, ఎలిజబెత్ శేషాద్రి (తమిళనాడు), కె. ఆంజనేయులు, ప్రవీణ్ (తమిళనాడు), డా॥ ఎస్.రాఘవులు, శ్రీమతి అన్నపూర్ణ, టి.ఎల్ నరసింహారావు (లోక్‌సత్తా ఉద్యమం), ఎ.ఆర్.కె చౌదరి, మురళీధర్, ఉప్పు సుధాకర్ (టి.జె.ఎ.సి) పాల్గొన్నారు. ■

# మంచిచదువుల కోసమే సురాజ్యఉద్యమం : జేపీ

ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద జయప్రకాష్ నారాయణ్, సురాజ్య నేతలు జరుపుతున్న మూడు రోజుల జనచైతన్య నిరాహార దీక్ష డిసెంబర్ 6 రెండోరోజుకు చేరుకుంది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి, టీఆర్ఎస్ నేత కె. తారకరామారావు, సీపీఎం నేత వై.వి రావు, తదితరులు రెండోరోజు దీక్షాశిబిరాన్ని సందర్శించి జేపీకి సంఘీభావం తెలిపారు. వేలసంఖ్యలో విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలు పాల్గొనటం, వందేమాతరం నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సురాజ్య నిరాహార దీక్షావేదికలో ఉత్తేజకర వాతావరణం నెలకొంది.

**డిసెంబర్ 6**
**జన చైతన్య దీక్ష**
**విశేషాలు**

అంతకుముందు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేదిక మీద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జేపీ, ఇతర నేతలు నివాళులర్పించారు.

రెండోరోజు దీక్ష సందర్భంగా హాజరైనవారినుద్దేశించి జేపీ మాట్లాడుతూ... బాబాసాహెబ్ ఆశయాలకు, సురాజ్య లక్ష్యాలకు ఎటువంటి భేదం లేదన్నారు. మంచిచదువును అందించటం ద్వారా వివక్షను తొలగించే ఏర్పాట్లు చేస్తారని ఆశించిన అంబేద్కర్, తాత్కాలిక ఉపశమనంగా కేవలం 20ఏళ్లపాటే రిజర్వేషన్లు ఉండాలని చెప్పారని, అయితే ఆయన ఆశను మన రాజకీయవ్యవస్థ ఘోరంగా విఫలం చేసిందని అన్నారు. ఆ రిజర్వేషన్లనే సర్వరోగనివారిణిగా చూపుతూ, వాటిని ఓట్లు దండుకునే మార్గంగా తయారుచేసుకుని, ప్రజల్ని మాత్రం ఓటువేసే జీవచ్ఛవాలుగా, తాత్కాలిక తాయిలాల కోసం చేయిజాచే బిచ్చగాళ్లుగా మార్చారని అన్నారు. సురాజ్యం అంటే బిచ్చగాళ్లుగా ఉండే ఓటర్లు కాదు, ఆత్మగౌరవం గల పౌరులు అన్నారు. అందుకే అంబేద్కర్ ఆశించినట్టు వివక్షలేని సమాజాన్ని సాధించటానికి మంచిచదువు అందించటాన్ని సురాజ్య కీలక డిమాండ్లుగా మార్చి ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరిచేందుకు నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు.

రెక్కాడితేగానీ డొక్కాడని రోజుకూలీలు మొదలుకుని ప్రతి ఒక్కరూ తమ బిడ్డల భవిష్యత్తుకోసం తాహతుకు మించి ఖర్చు చేసి మరీ చదువులు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారని, అయితే నాణ్యమైన చదువు మాత్రం అందటం లేదని జేపీ నిర్దిష్టమైన ఆధారాలతో చెప్పారు. లెక్కలు, భాష, తర్కం అన్నింటిలో మన చదువులు నాసిరకంగా ఉండటం వల్లే ఇటీవల 74 దేశాలలో జరిపిన సర్వేలో భారతదేశం అట్టడుగు నుంచి రెండో స్థానంలో 73వ స్థానంలో ఉందని అన్నారు. చాలా ప్రయివేటు పాఠశాలల్లో వసూలుచేసే ఫీజులకన్నా ఎక్కువగా నెలనెలా ప్రభుత్వం పాఠశాలలో ఒక్కో విద్యార్థి మీద రూ.1500, ఏటా రూ.18,000 ప్రభుత్వం ఖర్చుచేస్తోందని, అయినా పిల్లల్లో వికాసం కనిపించటం లేదన్నారు. ఇప్పుడు చేస్తున్న దానికంటే కేటాయింపుల్ని పెంచటంతోపాటు విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మంచి చదువున్న పౌరులు తయారుకానంతవరకూ మన రాజ్యాంగం చిత్తుకాగితంతో సమానం.

తెలంగాణ రాష్ట్ర సమితి నేత కె. తారకరామారావు మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం శాసనసభ్యుల బృందంగా పర్యటిస్తున్నప్పుడు దేశంలో మౌలికమార్పుల కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని చేపడితే అందుకు తాము కూడా పూర్తిస్థాయి మద్దతునిస్తామని ప్రతిపాదించినప్పుడు జేపీ అంగీకరించారని, ఆ క్రమంలోనే ఆగస్టు 9నుండి జరుగుతున్న సురాజ్య ఉద్యమంలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక రాజకీయపార్టీ నేతగా ఎందుకు

మరో రాజకీయ పార్టీ నేత చేస్తున్న ఉద్యమంలో పాల్గొంటున్నారని తనను ప్రశ్నించారని, సురాజ్యం, సుపరిపాలన వంటి ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం కేవలం సంఘీభావం తెలపటమేకాకుండా అవసరమైతే భుజం భుజం కలిపి కూడా పనిచేయాల్సిఉంటుందని స్పష్టంచేశారు. సురాజ్య ఉద్యమానికి అండగా నిలవటం అన్ని పార్టీల, మొత్తం సమాజం బాధ్యత అన్నారు. అందుకోసం ఈ జనచైతన్య ఉద్యమం చాలా అవసరమని అన్నారు. భావజాల వ్యాప్తిలో సురాజ్యఉద్యమం పూర్తిగా సఫలమైందని, రెండోదశగా ఆందోళనాపంథాలోకి ప్రవేశించాలన్నారు. లక్షలమందిని పోరాటానికి సమాయత్తం చేయాలన్నారు. అలాగే ఇటీవల అవినీతి+ సంక్షేమం= అధికారం అనే ఫార్ములాను కనిపెట్టి సంక్షేమం పేరుతో పప్పుబెల్లాల్లాంటి పథకాలను పంచుతున్నారని, ఆ తాత్కాలిక సెంటిమెంట్లను, తాత్కాలిక సూత్రాలను ప్రజలు తిప్పికొట్టే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు.

అధికార వికేంద్రీకరణలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మొదలైందని కేటీఆర్ అన్నారు. డిసెంబర్ 28న కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో కూడా జేపీ లోక్‌సత్తా తరుపున ఆ మాటను వినిపించాలని కోరారు. మాటకు కట్టుబడి ఉండే నేతగా జేపీ పట్ల మిగిలిన రాజకీయ నేతలందరికన్నా ఎక్కువ గౌరవం ఉందని, తెలంగాణపై తొలినుంచీ వినిపిస్తున్న తన ప్రామాణిక వాదనను ఢిల్లీలో కూడా వినిపించి కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్‌లకు లోక్‌సత్తా ఆదర్శంగా నిలవాలని అన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 20 సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ, అధర్మం, అవినీతిపై ధర్మం, నీతి గెలవటం యుగయుగాలుగా నిరూపితమవుతున్న సమాజ ధర్మమని, వ్యక్తిగతంగా సురాజ్యం కావాలని కోరుకుంటున్నవారు కూడా సమాజంలో ఉన్న భ్రష్టరాజకీయాల ప్రవాహంలో కొట్టుకుపోతుంటే, ప్రవాహంలో నిలదొక్కుకుని జేపీ లాంటి వాళ్లు పోరాడుతున్నారన్నారు. వ్యక్తిగతంగా, కాంగ్రెస్ పార్టీ తరుపున సురాజ్యం డిమాండ్లు నెరవేర్చటానికి చేయగలిగిందంతా చేస్తానని మనసావాచాకర్మణా త్రికరణ శుద్ధిగా చెబుతున్నానని తులసిరెడ్డి అన్నారు.

సీపీఎం నేత వై.వి రావు మాట్లాడుతూ, రాజకీయంగా భిన్నాభిప్రాయాలున్నా సురాజ్య లక్ష్యాల కోసం అన్ని పార్టీలూ కలిసికట్టుగా కదలాలన్నారు.

జేపీ వచ్చాక రాజకీయాలలో సానుకూల దృక్కోణం వచ్చిందని, జీవనవ్యాపారంలో మునిగిపోయి రాజకీయాన్ని విస్మరించిన మధ్యతరగతి సురాజ్య లక్ష్యాలను సాకారం చేసేందుకు కదలాలని సామాజిక కార్యకర్త దేవి విజ్ఞప్తి చేశారు.

జేపీ రాజకీయాలలోకి రావటం శుభపరిణామమని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నేత జానకిరాం సురాజ్య ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.

సుపరిపాలన కోసం సురాజ్య లక్ష్యాలను సాధించుకోవటం మనందరి బాధ్యత అని ప్రజ్ఞాభారతి అధ్యక్షుడు త్రిపురనేని హనుమాన్ చౌదరి అన్నారు.

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు కూడా వచ్చి జేపీ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

దీక్షావేదికను సందర్శించి సంఘీభావం తెలిపినవారిలో, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు దేవులపల్లి అమర్, కె. శ్రీనివాసరెడ్డి, షేట్కారీ సంఘటన, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శంకరరెడ్డి, 'ఖాజా' రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, హైదరాబాద్ విముక్తి ఉద్యమం నేత లక్ష్మీనారాయణ, జైభారత్ రాష్ట్ర సమన్వయకర్త లోక్‌నాథ్, స్వదేశీ జాగరణ్ మంచ్ నేత నరసింహ నాయుడు, సమతా హిజ్రా హక్కుల ఐక్యవేదిక నేత విజయకుమార్, ఇండియా ఎగనెస్ట్ కరప్షన్ ప్రతినిధులు హనుమంతు యాదవ్, రాజేష్, పౌర ఉద్యమకారుడు సత్యప్రసాద్ (చెన్నయ్), యువ రచయిత జంపన్న, ఐ ఫోకస్ సంస్థ ప్రతినిధులు, వివిధ దూరప్రాంతాల నుంచి సైతం వచ్చిన ఆలోచనాపరులు ఉన్నారు.

సురాజ్య జనచైతన్య రెండోరోజు నిరాహారదీక్షలో జేపీతోపాటు కార్తీక్‌చంద్ర, హైమా ప్రవీణ్, కె. శ్రీనివాసరెడ్డి, డి.సోమసుందర్, సోలిపేట రామచంద్రారెడ్డి, చెన్నమనేని రాజేశ్వరరావు, డి.వి.విఎస్ వర్మ, కాకి మాధవరావు, ఎస్.మనోరమ, పి.అన్నపూర్ణ, ఎంవిఎస్ రాజు (మానవసమాజ సంస్థ), ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, డా॥ రావు చెలికాని, రామకృష్ణం రాజు, సరోజ, వర్ధని, పాల్గొన్నారు. ■

# అంతం కాదిది ఆరంభం

## రాజకీయాల దిశను మార్చాలని యువతకు జేపీ పిలుపు



డిసెంబర్ 5వ తేదీ నుంచి జయప్రకాష్ నారాయణ్, కొందరు సురాజ్య ఉద్యమ నేతలు, పౌరులు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద చేస్తున్న సురాజ్య జనచైతన్య నిరాహారదీక్ష 7వ తేదీన ముగిసింది. ఎమ్మెల్సీ చుక్కా రామయ్య జేపీ చేత కొబ్బరినీరు తాగించి దీక్ష విరమింపచేశారు. సురాజ్య దీక్ష ముగింపు అంతం కాదు, ఆరంభం మాత్రమే అని జేపీ ప్రకటించారు. ఒక బలమైన ఆరంభానికి సురాజ్య దీక్ష పునాది వేసిందని అన్నారు.

ఈ సందర్భంగా భారీసంఖ్యలో హాజరైన యువతను, విద్యార్థినీ విద్యార్థులను, ప్రజలను, పలు సంస్థల ప్రతినిధులను, యువతను ఉద్దేశించి జేపీ మాట్లాడుతూ, సురాజ్య దీక్షను తాము ప్రభుత్వానికో, రాజకీయ పార్టీలకో వ్యతిరేకంగా చేయలేదని, కొన్ని మౌలిక సమస్యలపై పరిష్కారాలు చూపుతూ అందులో భాగస్వాములయ్యేలా వారిని ఆలోచింపచేసేందుకే, చైతన్యపరిచేందుకే దీక్ష చేశామన్నారు. అన్ని రాజకీయ పార్టీల అగ్రనేతలూ సురాజ్య ఉద్యమానికి మద్దతును తెలియచేయటం పట్ల జేపీ హర్షం వ్యక్తం చేశారు.

**డిసెంబర్ 7**
**జన చైతన్య దీక్ష**
**ముగింపు విశేషాలు**

పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, దత్తాత్రేయ, వైకాపా నేత జూపూడి ప్రభాకర్, తెరాస నేత శ్రవణ్, తెలంగాణ విమోచన సమితి నేత, ఎమ్మెల్సీ కపలవాయి దిలీప్, కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, త్రిపురాన వెంకటరత్నం, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, సీపీఎం నేత కృష్ణయ్య, ఆర్ఎస్‌పి కార్యదర్శి జానకిరాం, ఫార్వర్డ్‌బ్లాక్ నేత సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ నేత శేషగిరిరావు, ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు, సినీదర్శకుడు రాజమౌళి, నిర్మాతల మండలి అధ్యక్షుడు తమ్మారెడ్డి భరద్వాజ, తెలకపల్లి రవి, రసమయి బాలకిషన్, రైతు సంఘాల నేతలు బలరాం రెడ్డి, హనుమంతు రెడ్డి తదితరులతోపాటు పలు ప్రజాసంఘాల ప్రతినిధులు కూడా జేపీ దీక్ష విరమణకు హాజరై సంఘీభావం తెలిపారు.

జేపీ ప్రసంగిస్తూ....చుట్టూ వున్న సమస్యలను చూసి రాజకీయాలను ద్వేషిస్తూ గుండెలు బాదుకోవాల్సిన పన్లేదని, ఎవరికివారు, ఎక్కడికక్కడ సురాజ్య ఎజెండాతో రాజకీయాల్ని బాగుచేసుకుని అవినీతిని అంతం చేసి, అందరికీ ఎదిగే

అవకాశాలున్న వ్యవస్థను సాధించుకోవాలని ప్రజలకు, ముఖ్యంగా యువతకు సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం నెలకొన్న సంక్షోభానికి ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో, శాసనకర్తలో ప్రధాన కారణం కాదని, అంతిమబాధ్యత ఓటరు మీదే ఉంటుందని స్పష్టంచేశారు.

స్వేచ్ఛ, ఓటుహక్కు ఉన్న దేశంలో ఇలా నిరాహారదీక్ష చేయాల్సి వచ్చింది అంటే అది వ్యవస్థ వైఫల్యమే తప్ప గర్వంగా భావించాల్సిన అంశం కాదన్నారు. కానీ ఎప్పుడూ చేయనివారు ఇలా దీక్ష చేయటం వల్ల కనీసం ప్రజలలో ఆలోచన పెరుగుతుందనే ఉద్దేశంతోనే చెన్నమనేని రాజేశ్వరరావు, కాకి మాధవరావు, తనలాంటి వాళ్ళు ఈ దీక్షలో పాల్గొన్నారని అన్నారు. అన్ని పార్టీలూ, సంస్థలు, మీడియా కలిసిరావటం వల్ల సురాజ్య దీక్ష, డిమాండ్లు ప్రజలలోకి వెళ్లాయని, మంచి ఫలితాన్ని సాధించామన్నారు. రాజకీయాన్ని మార్చటానికి తిడుతూ కూర్చుంటే లాభంలేదు, మనం కూడా కొంత ఆలోచించి పరిష్కారాలలో భాగమవ్వాలని కనీసం 15-20శాతం ప్రజలనుకున్నా ఈ దీక్ష లక్ష్యం ఇప్పటికే కొంత నెరవేరినట్లన్నారు.

రాజకీయం అంటే పెద్దపెద్ద సిద్ధాంతాలు కాదని, స్థానికంగా మనకు కావలసిన అన్ని సేవల్నీ సక్రమంగా అందించగలగటం, మనకు ఎదిగే అవకాశాల్ని కల్పించటమేనని జేపీ అన్నారు. ప్రజలకు ఇప్పటిదాకా స్థానికంగా ఎక్కడికక్కడ పన్నుల డబ్బులకు తగ్గ సేవలు అందటం లేదు. స్థానిక ప్రభుత్వాలను స్వతంత్రంగా పనిచేసేలా అధికారాన్ని వికేంద్రీకరించాలి. ప్రజలకు కావలసిన ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్లు, మంచినీటి సదుపాయం వంటి చిన్నచిన్న సేవలు కూడా సక్రమంగా అందటం లేదన్నారు. ఇదంతా చివరికి ఓ విషవలయంలా మారి రాజకీయమంటే అసహ్యమైనది, జుగుప్సాకరమైనది అనే భావనను ప్రజలలో కలిగించాయని అన్నారు. కానీ రాజకీయాలను ద్వేషించటం వల్ల సమస్య ఇంకా జటిలమవుతుందని, రాజకీయాల్ని ఎలా బాగుచేసుకోవాలో తెలుసుకుని కృషి ప్రారంభించాలన్నారు.

అవినీతి అంతానికి పటిష్టమైన వ్యవస్థను జాతీయస్థాయిలో, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేయాలని, దాంతోపాటు అవినీతికి మూలమైన ఎన్నికలలో చట్టవిరుద్ధ ఖర్చును నియంత్రించేందుకు, సమర్థులు, నిజాయతీపరులు రాజకీయాలలోకి వచ్చేందుకు దామాషా ఎన్నికల వ్యవస్థను తీసుకురావాలన్నారు. ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే, తక్కువ వచ్చినా ఓడిపోయినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ వల్ల రెండు ఓట్ల కోసం కూడా విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టే ధోరణులు ప్రబలాయన్నారు. ఈ ఎన్నికల పద్ధతిని మార్చి, సురాజ్య ఉద్యమం డిమాండ్ చేస్తున్నట్లు దామాషా ఎన్నికల పద్ధతిని తెస్తే ప్రతి ఓటుకూ విలువ లభించి, ఓట్లను బట్టి సీట్లు కేటాయించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

సురాజ్య దీక్షలో ప్రతిపాదించిన డిమాండ్లలో కనీసం రెండుమూడింటిని రాష్ట్రప్రభుత్వం వెంటనే చేయవచ్చని, పౌరసేవల హక్కుచట్టం, లోకాయుక్త, ప్రజలకు ఎన్నికైన స్థానిక ప్రభుత్వాల ద్వారా నేరుగా రాష్ట్రబడ్జెట్‌లో 10శాతం నిధుల్ని స్థానిక అవసరాల కోసం కేటాయించటం వంటివి వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈవేళ ఉన్న సమస్యల్ని మనం ఈతరంలోనే పరిష్కరించాలని, రాబోయే తరాలవారికి కొత్త సమస్యలు తప్ప పాత సమస్యలు ఉండకూడదని అన్నారు.

సురాజ్య తర్వాతి దశలో గ్రామాలకు విస్తరిస్తాం, యువత కీలకపాత్ర పోషించాలి

సురాజ్యం తదుపరి దశలో భాగంగా గ్రామస్థాయి వరకూ విస్తరిస్తామని ఇందులో యువత కీలకపాత్ర పోషించాలని కోరారు. తప్పులు జరిగింది పెద్దల తరంలోనే అయినా వాటి వల్ల నష్టపోయేది తామే కాబట్టి మార్పు కోసం యువత కదలాలని, ఆవేశాన్ని, ఆలోచనను రంగరించుకుని, గుండెను మెదడును అనుసంధానం చేసుకుని పనిచేయాలని కోరారు. ఇప్పటివరకూ 90 పట్టణాలలో ఏర్పాటుచేసిన సురాజ్య కమిటీలను, ప్రజాకౌన్సిళ్లను కొనసాగించాలని, స్థానిక ఎన్నికలు జరపనందున అక్కడి సమస్యలపై చర్యలకు కృషి చేయాలని, స్థానిక అవినీతి సమస్యలపై జనలోకాయుక్త ద్వారా కృషి చేయాలన్నారు. యువత ఏడాదిలో మూడు రోజులు గ్రామాలకు కేటాయించి అక్కడి పాఠశాలల్లో విద్యాప్రమాణాల మీద అధ్యయనం చేయాలని, ఇతర స్థానిక సమస్యలను పరిశీలించాలని, మరోరోజు అక్కడి ప్రజలందరినీ సమావేశ పరిచి ఆ స్థానిక సమస్యల పరిష్కారానికయ్యే ఖర్చు, 10శాతం

రాష్ట్రబడ్జెట్‌ను కేటాయిస్తే తలసరి వచ్చే రూ.2000లతో ఆ ఊరికి లభించే డబ్బు, పరిష్కరించుకునే తీరు గురించి వివరించాలన్నారు. ఇందుకు కావలసిన తర్ఫీదు, టెస్టింగ్ పరికరాల్ని సురాజ్య ఉద్యమం అందిస్తుందన్నారు. సురాజ్య ఉద్యమం రాక్షసత్వానికి-దైవత్వానికి, నీతికి-అవినీతికి మధ్య జరిగే పోరాటం కాదని, మూర్ఖత్వానికి-విజ్ఞతకు, అర్థంలేని ఆవేశానికి-లోతైన ఆలోచనకు, తాత్కాలిక పథకాలకు-జాతి దీర్ఘకాలిక ప్రయోజనాలకు మధ్య జరిగే పోరాటమని, ఇది మనందరి ఉమ్మడి పోరాటమని జేపీ పేర్కొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, సురాజ్య డిమాండ్లకు వ్యక్తిగతంగా, పీసీసీ అధ్యక్షుడిగా పూర్తి సంఘీభావం తెలియచేస్తున్నానని, లోకాయుక్త, స్థానిక అధికారాలు, విద్య, ఆరోగ్యంపై ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవటానికి సిద్ధమేనన్నారు.

బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, దత్తాత్రేయ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సంస్కరణల అవసరముందని, ఇవి మన మధ్య నుంచే మొదలవ్వాలన్నారు. సురాజ్య తదుపరి దశలో కూడా తాము పూర్తి సహాయసహకారాలను అందిస్తామన్నారు.

ఈదేశంలో ఓ కొత్త రాజకీయానికి 65 ఏళ్ల తర్వాత నూతన ఎజెండాతో జేపీ చేస్తున్న కృషికి తాము మద్దతు పలుకుతున్నామని, పార్టీల్ని సొంత ఆస్తులుగా, ప్రభుత్వాల్ని దోపిడీకి మార్గంగా చేసుకునే సంస్కృతి నుంచి బైటపడి ప్రజల భాగస్వామ్యమున్న పార్టీల్ని, పాలనను రూపొందించుకుని ప్రజాస్వామ్యాన్ని ఓ అద్భుత యంత్రంగా తయారు చేసుకోవాల్సుందని వైకాపా నేత జూపూడి ప్రభాకర్ అన్నారు.

అన్ని ప్రాంతాలలోని తమ పార్టీ శాఖల మద్దతు సురాజ్య ఉద్యమానికి ఉంటుందని సీపీఎం నేత కృష్ణయ్య తెలిపారు.

కలుషిత రాజకీయాల మధ్య అన్ని పార్టీలనూ ఏకం చేసి నడిపిస్తున్న సురాజ్య ఉద్యమం గొప్ప రిలీఫ్‌లా ఉందని టీవీఎస్ నేత కె.దిలీప్ అన్నారు.

ఆర్థిక, రాజకీయ, సామాజిక కోణాలున్న సురాజ్య ఉద్యమాన్ని చేపట్టటం ద్వారా జేపీ చాలా పెద్ద సాహసం చేశారని చుక్కా రామయ్య అన్నారు.

సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాజకీయ, ఎన్నికల ప్రక్షాళన లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం అసాధ్యమన్నారు.

సినీ దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ, అన్ని పార్టీల నుంచి డబ్బులు తీసుకుని, ఎదుటి పార్టీని తిడుతూ పాటలు రాసే ఓ సినీపాటల రచయిత సురాజ్య ఉద్యమంతో స్ఫూర్తిపొంది ఉచితంగా పాట రాసి ఇచ్చాడన్నారు. ఈరోజు యువతలో ఏదో సాధిద్దామని, దేశానికి మంచి చేద్దామనే ఆరాటం ఉందని, ఎలా చేయాలో తెలియటం లేదని అన్నారు. అందుకు సురాజ్య వారికి మంచి అవకాశమన్నారు. సురాజ్య ఉద్యమం తొలిదశ పూర్తయిందని, మలిదశలో సరైన యాక్షన్‌ప్లాన్‌ను యువతకు అందిస్తూ ముందుకెళ్తామన్నారు. ఆసక్తిగలవారు 1800-4252688కు ఫోన్ లేదా 94406 22999కు ఎస్ఎంఎస్ చేయాలని కోరారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బోయినపల్లి వెంకటరామారావు మాట్లాడుతూ, లోక్‌నాయక్ జేపీతోపాటు తాను ఎంతోకాలం పనిచేశానని, ఇప్పుడు లోక్‌సత్తా జేపీతో పనిచేయటం ఒక మహదవకాశంగా భావిస్తున్నానని అన్నారు. సురాజ్యం సాధించే శక్తి, సాహసం జేపీకి ఉన్నాయని, ఆయనకు అందరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

నల్లదొరల మీద తన బిడ్డలు దీక్ష చేయటాన్ని చూసి పైనున్న మహాత్మాగాంధీ కూడా కంటతడి పెడతారని తెరాస నేత శ్రవణ్ అన్నారు. తాను జేపీ అభిమానినని, రాజకీయాల ప్రక్షాళనకు మంచి రాజకీయ పోరాటమే మార్గమని అన్నారు.

దీక్షలో పాలొన్న కార్తీక్ చంద్ర, శ్యాం, మురళి, అన్నపూర్ణ, పద్మారాణి, ఎంవిఎస్ రాజు, హైమా ప్రవీణ్, సోమసుందర్ తదితరులను జయప్రకాష్ నారాయణ్ అభినందించారు. కార్యక్రమంలో డి.వి.వివిఎస్ వర్మ, చెన్నమనేని రాజేశ్వరరావు, ప్రొఫెసర్ నాగేశ్వర్, కాకి మాధవరావు తదితర సురాజ్య సారథ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్తీక్‌చంద్ర, యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు పి. శివాజీ ప్రజల చేత సురాజ్య ప్రతిజ్ఞ చేయించారు. సురాజ్య దీక్షా కార్యక్రమ సమన్వయకర్త కటారి శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. ■

# సందేశాత్మక చిత్రాలు తీయాలనే ఉంది...కానీ

## ప్రముఖ సినీ దర్శకులు రాజమౌళి

సందేశాత్మక చిత్రాలు రూపొందించాలనే కోరిక తనకు ఉందని, అయితే దేశ సమస్యలకు ఒక ఉద్వేగభరితమైన ఆచరణసాధ్య మైన పరిష్కారం కోసం ఆలోచిస్తున్నానని ప్రముఖ దర్శకులు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. సురాజ్య ఉద్యమంలో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో పాల్గొన్న యువతీయువకులతో ఇష్టాగోష్టి కార్యక్రమం రాజమౌళి ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయుడు, అపరిచితుడు సినిమాల లోలాగా అవినీతిపరులను చంపడం పరిష్కారం అని తాను అనుకోవడం లేదని రాజమౌళి అన్నారు. సినిమాలు ఎలా తీయాలి? సినిమాలలో అవకాశాలు ఎలా పొందాలి? సామాజిక సమస్యలను ఎలా చిత్రించాలి అనే అంశాలపై యువతీ యువకులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥జేపీ మాట్లాడారు. దేశంలో నిర్మాణాత్మక ఉద్వేగాలను పెంచడం కోసం మంచి చిత్రాలు తీయాలని, యువతలో స్ఫూర్తిని నింపే పాటలు రాయాలని కోరారు. సురాజ్య ఉద్యమ లక్ష్యాలను లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డి.వి.వి.యన్ వర్మ వివరించారు. సురాజ్య ఉద్యమ సారధ్య బృంద సభ్యులు కార్తీక్ చంద్ర, పోటీల ఇంచార్జీ నరేష్, గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ మూర్తి, లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యదర్శి డా॥పి. భాస్కరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సురాజ్యం సృజనాత్మక కళల పోటీలు**

### బహుమతి ప్రధానం

షార్ట్‌ఫిల్మ్ కేటగిరిలో టాప్ – 3, షార్ట్‌ఫిల్మ్‌ను ఎంపికచేశారు. మార్పుపేరుతో హైదరాబాద్‌కు చెందిన శశాంక్ రూపొందించిన లఘుచిత్రం, నవభారతం పేరుతో విశాఖకు చెందిన నందకిషోర్ రూపొందించిన లఘుచిత్రం, రీ బిల్డింగ్ ఇండియా పేరుతో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి మధు రూపొందించిన లఘుచిత్రాలకు బహుమతులు అందచేశారు. గీతరచన పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన టి.నాగరాజు, హైదరాబాద్‌కు చెందిన బి.రాజేష్ ఖన్నాలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. వ్యాసరచన పోటీల్లో నెల్లూరుకు చెందిన శ్రేయ, అనంతపురంకు చెందిన ఇమ్రాన్‌ఖాన్, ప్రకాశం జిల్లా చెందిన రీనానాల్ వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. పోస్టర్ డిజైనింగ్, నినాదాల పోటీల్లో ఖమ్మం జిల్లాకు చెందిన నల్లూరి శివరామకృష్ణ ప్రథమ బహుమతులు పొందారు. ■






# యువతకు స్ఫూర్తినిచ్చిన సురాజ్య ఉద్యమం

- పి. శివాజీ

క్విట్ ఇండియా రోజైన ఆగస్టు 9 (2012)న పార్టీలకతీతంగా ప్రారంభమైన సురాజ్య ఉద్యమం తొలి దశ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం డిసెంబర్ 9తో ముగిసింది. ఉద్యమం మలిదశలో భాగంగా గ్రామాలకు విస్తరించే కృషి మొదలైంది. ఇప్పటికే సురాజ్య ఉద్యమం తొలిదశలో భాగంగా కార్యక్రమాలను నిర్వహించిన 90 పట్టణాలలో, వివిధ నగరాలలో సురాజ్య కమిటీలు ఏర్పడ్డాయి, ప్రజాకౌన్సిళ్లు ఏర్పడ్డాయి. ఇవన్నీ కూడా ఉద్యమ రెండోదశలో స్థానిక ప్రజాసమస్యలను చేపట్టి చురుగ్గా కార్యక్రమాలను చేపడతాయి. జనలోకాయుక్త కమిటీలు స్థానిక అవినీతిపై నిర్దిష్ట సాక్ష్యాలతో పోరాడే ప్రయత్నం చేస్తాయి. యువతను గ్రామాలలో విద్య, ఆరోగ్యం, స్థానిక ప్రభుత్వాల పనితీరు మెరుగుపరిచే కృషిలో భాగస్వాముల్ని చేసే ప్రయత్నం ఈ దశలో జరుగుతుంది. గ్రామాలలోని పాఠశాలల్లో విద్యాప్రమాణాలని శాస్త్రీయంగా అంచనావేసి, పనికొచ్చే మంచి విద్యని అందించటం, బీదరిక నిర్మూలనకి ప్రథమ కర్తవ్యంగా ప్రజలలో అవగాహన పెంచటం ఒక కీలకలక్ష్యం. అలాగే సురాజ్య ఉద్యమం ప్రతిపాదిస్తున్నట్టు తలసరి ఏటా రాష్ట్ర బడ్జెట్ నుంచి పదిశాతం, అంటే ప్రతి పౌరునికీ సుమారు రూ. 2000 కేటాయిస్తే ఆ ఊళ్లో సమస్యల్ని స్థానిక ప్రజలే ఎలా వెంటనే, నాణ్యతతో పరిష్కరించుకోవచ్చో వివరించి ఆ దిశగా మార్పు కోసం వారిని సమాయత్తం చేస్తారు. ఇందుకోసం యువతను ఏడాదికి 3,4 రోజులు సమయం కేటాయించాలని సురాజ్య కమిటీ విజ్ఞప్తి చేసింది.

సురాజ్య ఉద్యమ తొలిదశ ఉద్యమంలో భాగంగా ఇప్పటికే వివిధ కళాశాలల్లో, బైట దాదాపు 2,00,000 మంది విద్యార్థులను, యువతను చేరుకున్నారు. వారిలో సగానికిపైగా మందికి సురాజ్యం గురించి కొంత అవగాహన కల్పించారు. సురాజ్య డిమాండ్లు, వాటిలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏమున్నాయి, కేంద్ర పరిధిలో ఏమున్నాయి, వాటిని రాజకీయ డిమాండ్లుగా ఎలా సాధించుకోవాలి, వాటి వల్ల గ్రామస్థాయి నుంచి ప్రజల జీవితాలలో ఎంత గణనీయ మార్పు వస్తుంది అన్నీ వివరంగా తెలియచేశారు. సురాజ్య ఉద్యమ ప్రాథమిక



డిమాండ్లు ఇవి: 1) రాష్ట్రంలో, దేశంలో అవినీతిని అంతం చేసేందుకు బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల చట్టవ్యవస్థల్ని ఏర్పాటుచేయాలి. కేంద్రంలో బలమైన లోక్‌పాల్‌ను, అదేరీతిలో రాష్ట్రంలో లోకాయుక్తను ఏరీతిలో ఏర్పాటుచేయాలో ఇప్పటికే సురాజ్య సారథ్య సంఘం కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు అందించారు. 2) పౌరులు ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్లు, మంచినీటి కనెక్షన్లు తదితర ప్రభుత్వ సేవల కోసం దేబిరించాల్సిన అవసరం లేకుండా ఒక పౌరహక్కుగా వాటిని నిర్ణీత గడువులో అందించేందుకు సిటిజన్ ఛార్టర్స్‌ను అమలు చేయాలి. చెప్పిన గడువులోగా పౌరులకు ఆ సేవలను అందించలేకపోతే రోజుకు రూ.250-300 పరిహారం చెల్లించాలి. ఆ తప్పుకు బాధ్యులైన అధికారులకు జరిమానా విధించాలి. ఈ చట్టాన్ని కూడా సురాజ్య కమిటీ తయారుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి అందించింది. 3) అధికారాన్ని వికేంద్రీకరించి, రాష్ట్ర బడ్జెట్ నుంచి నేరుగా 10శాతం స్థానికంగా ఎన్నికైన ప్రభుత్వాల ద్వారా ప్రజలకు కేటాయించాలి. వారు విద్య, ఆరోగ్యం, రోడ్లు, వీథిదీపాలు, తాగునీరు వంటి సమస్యలను తమంతటతాము పరిష్కరించుకునే అవకాశం కల్పించాలి. 4) ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతికేలా అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించేందుకు ఆ రంగాలను సమూలంగా ప్రక్షాళన చేయాలి. 5) ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే, ఒక్క ఓటు తక్కువ వచ్చినా ఓడిపోయినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ వల్ల రెండు ఓట్ల కోసం కోట్లు ఖర్చు పెట్టి తిరిగి ఆ డబ్బుకు అనేకరెట్లు దండుకునేందుకు అధికారులతో కలిసి రాజకీయ నేతలు భారీఅవినీతికి పాల్పడుతున్నారు. సామాన్య ప్రజలు రాజకీయాలలోకి రాలేకపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు, నిజాయతీపరులు, సమర్థులు తిరిగి రాజకీయాలలోకి వచ్చేందుకు ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను మార్చి, ప్రతి ఓటుకు విలువ ఉండేలా, ఓట్ల శాతానికి తగ్గ సీట్లు లభించేలా భారతదేశానికి తగ్గ దామాషా ఎన్నికల వ్యవస్థను తీసుకురావాలి. (ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక తీర్మానాన్ని (యు.ఎన్.సి.ఎ.సి) భారతదేశం ధృవీకరించింది కాబట్టి, మహిళా దినోత్సవం, అక్షరాస్యతా దినంలాగానే అవినీతి వ్యతిరేక దినాన్ని (డిసెంబర్ 9) కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వంలోనివారంతా ఈ అవినీతి వ్యతిరేక చైతన్యాన్ని పెంచే, ప్రచారం చేసే కార్యక్రమాలలో పాల్గనేలా చేయాలి. సమాచార హక్కు చట్టం, 2005లోని సెక్షన్ 4.1 (బి) ప్రకారం, ప్రజాసమాచారాన్ని పాలనావ్యవస్థ తప్పనిసరిగా, సానుకూల ధోరణితో వెల్లడించాలి అనే డిమాండ్లను కూడా ముఖ్యమంత్రికి ఇచ్చిన విజ్ఞాపనలో సురాజ్య సారథ్య సంఘం పేర్కొంది).

ఈ ఐదు ప్రధాన ప్రాథమిక డిమాండ్లపై ప్రజలలో చైతన్యాన్ని తెచ్చి వారిని సమీకరించేందుకు జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5,6,7 తేదీలలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద చేసిన సురాజ్య జనచైతన్య నిరాహార దీక్ష శిబిరాన్ని దాదాపు 10,000మంది సందర్శించి జేపీకి, ఇతర సురాజ్య సారథ్య సంఘం బృందానికి సంఘీభావం తెలిపారు. పనిదినాలైనా, ఎవరినీ పిలవకపోయినా, ఇతర జిల్లాల నుంచి కూడా ఎవరూ రావొద్దని, స్థానికంగానే సంఘీభావ ర్యాలీలను నిర్వహించుకోవాలని లోక్‌సత్తా సహా ఇతర సురాజ్య భాగస్వాములందరికీ తెలియచేసినా, కనీసం స్థానికంగా బ్యానర్లు తదితర ప్రచార కార్యక్రమాలేవీ నిర్వహించకపోయినా, కేవలం హైదరాబాద్‌లో సురాజ్య ఉద్యమంలో భాగస్వాములైన వివిధ ప్రజాసంఘాలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువత, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు వచ్చి దీక్షా శిబిరాన్ని జనసందోహంగా మార్చారు. సాధారణంగా మొదటి రోజు తర్వాత ఏ దీక్షాశిబిరంలోనైనా జనం తగ్గుతారు. కానీ జేపీ దీక్షాశిబిరంలో మొదటిరోజు కంటే రెండో రోజు, అంతకంటే ఎక్కువగా మూడోరోజు జనం, ముఖ్యంగా మహిళలు వచ్చారు. తన 90 ఏళ్ల జీవితంలో దాదాపు 70ఏళ్లపాటు ఉద్యమాలలో గడిపిన స్వాతంత్ర్య సమరయోధుడు చెన్నమనేని రాజేశ్వరరావు వయోభారాన్ని కూడా లెక్కచేయకుండా గత కొన్ని నెలలుగా సురాజ్య సమావేశాలలో, కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన కూడా దీక్షలో కొంతమేర ఉపవాసం చేయటం పలువురిని కదిలించింది. అలాగే కాకి మాధవరావు, రావు చెలికాని, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, పద్మనాభయ్య, సోలిపేట రామచంద్రారెడ్డి, రామకృష్ణంరాజు తదితర ప్రముఖులు కూడా రోజూ దీక్షకు హాజరై ఆ లక్ష్యం ఎంత విశిష్టమైనదో ప్రజలలో ఆలోచన పెంచే ప్రయత్నం చేశారు.

సురాజ్య ఉద్యమం చాలా లోతైన రాజకీయ ఉద్యమమే అయినప్పటికీ, ఇది పక్షపాత రాజకీయాలకతీతంగా జరిగిన

ఉద్యమంగా దీన్ని మలచటంతో అన్ని రాజకీయ పార్టీల నేతలూ ఈ ఉద్యమంలో పాల్గొంటూ వచ్చారు. కులం, మతం, ప్రాంతం, భాష, వ్యక్తులు వంటి కారణాలతో పార్టీలు విడిపోయి రాష్ట్రంలో ఒక శత్రుత్వ వాతావరణం నెలకొన్న ఈ సందర్భంగా సురాజ్య దీక్షలో అన్ని పార్టీల అగ్రనేతలూ కలిసికనపడటం ఒక రిలీఫ్‌లా అనిపించింది. జేపీ బృందం దీక్షలో కూడా వారంతా ఒకే వేదిక మీద కూర్చుని సంఘీభావం తెలియచేయటం ఇటీవలి కాలంలో గొప్ప దృశ్యమే. విధానపరంగా పార్టీల మధ్య ఎన్ని విభేదాలున్నా, దేశహితానికి అవసరమైన అంశాల కోసం అన్ని పార్టీలూ ఏకమవ్వాలి అనే సందేశాన్ని ఈ ఉద్యమం ఇచ్చింది. "స్వేచ్ఛ, ఓటు హక్కు ఉన్న దేశంలో ఇలా నిరాహార దీక్షలు చేయటం గర్వించదగ్గ విషయం కాదు. ఈ నిరాహారదీక్ష రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో వ్యతిరేకంగా కాదు. సమస్య ప్రజలలో ఉంది. కేవలం ప్రజలలో ఆలోచన పెరగటం కోసమే ఈ ప్రయత్నం. ఎప్పుడూ నిరాహార దీక్షలు చేయని మాలాంటి వాళ్లు దీక్షకు దిగితేనైనా ప్రజలలో చైతన్యం వస్తుందని ఆశ" అని జయప్రకాష్ నారాయణ్ పదేపదే చెబుతూవచ్చారు. ఆ ప్రయత్నం, ఆ ఆశ చాలావరకూ ఫలించింది.

ఇక చెప్పుకోవలసిన మరో అంశం, సురాజ్య వలంటీర్లుగా పనిచేసిన విద్యావంతులైన యువత గురించి. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలేవీ లేకుండా అనేకమంది విద్యార్థులు, సాఫ్ట్‌వేర్‌లాంటి వృత్తులలో ఉన్న యువత వచ్చి వలంటీర్లుగా సురాజ్య దీక్ష నిర్వహణలో పాల్గొని రేయింబవళ్లూ అలుపెరుగని సేవాభావంతో పనిచేశారు. జేపీ బృందం దీక్ష ముగింపు రోజు జరిగిన సభ నిజంగా ఒక ఉత్తేజకర సన్నివేశం. సంచలనాలు, రెచ్చగొట్టే ప్రసంగాలేవీ లేకుండా ఆలోచించే నిర్మాణాత్మక ఎజెండాతో అంత హుందాగా, స్ఫూర్తిదాయకంగా ఈవేళ యావత్ భారతదేశంలోనే ఏ సాంప్రదాయ పార్టీ సభ నిర్వహించలేదు. చివరికి నిజాయతీపరులైన అన్నా హజారే, అరవింద్ కేజ్రీవాల్ లాంటి వాళ్లు కూడా ప్రజలను రెచ్చగొట్టకపోతే వారిని ఆకట్టుకోలేం అని భావిస్తూ సింగిల్ పాయింట్ ఎజెండాతో ప్రజలను వెర్రెక్కిస్తున్న తరుణంలో, సురాజ్య ఉద్యమం ఉద్రేకం స్థానంలో ఆలోచనను పెంచి, స్ఫూర్తిని నింపి ప్రజలను, ముఖ్యంగా యువతను కార్యోన్ముఖుల్ని చేసేందుకు ఫలవంతమైన ప్రయత్నం చేసింది.

అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, చాలావరకు మీడియా కలిసిరావటంతో సురాజ్య దీక్ష, ఉద్యమ డిమాండ్లు ప్రజలలోకి విస్తృతంగా వెళ్లాయి. రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 15శాతం మేర ఉండే సంక్షేమ పథకాలలో వాటా గురించే కొట్టుకుంటూ మిగతా 85శాతాన్ని రాజకీయ నాయకుల దోపిడీకి వదిలేస్తున్న ప్రజలలో కనీసం 15-20 శాతంమందిలో ఆలోచన పెరిగినా, రాజకీయ పార్టీలను ఏమి డిమాండ్ చేయాలో అర్థమైనా, స్థానిక పరిపాలనలో భాగస్వాములయ్యే ప్రయత్నం మొదలైనా ఆ మేరకు సురాజ్య దీక్ష లక్ష్యం నెరవేరినట్టే.

విద్యావేత్త చుక్కా రామయ్య చేతుల మీదగా జనచైతన్య నిరాహారదీక్షను విరమించిన అనంతరం సభలో జయప్రకాష్ నారాయణ్ చెప్పినట్టు, "సురాజ్య ఉద్యమం రాక్షసత్వానికి-దైవత్వానికి, అన్యాయానికి-న్యాయానికి మధ్య యుద్ధం కాదు. ఇది మూర్ఖత్వానికి-విజ్ఞతకు, అర్థంలేని ఆవేశానికి- లోతైన ఆలోచనకు, తాత్కాలిక తాయిలాల పథకాలకు-జాతి దీర్ఘకాలిక ప్రయోజనాలకు మధ్య యుద్ధం. రాజకీయాలలో నిజాయతీ అనేది ఒక ప్రాథమిక అవసరం. కానీ దాన్నే అత్యుత్తమ, గరిష్ఠ అర్హత చేసేసుకుంటే మనం చాలా నష్టపోతాం."

అన్ని రంగాలనూ ప్రభావితం చేసే రాజకీయాలను తిడుతూకూర్చోకుండా, సురాజ్య ఉద్యమంలో భాగస్వాములై రాజకీయాలలో ఎజెండాను ప్రభావితం చేసేందుకు, రాజకీయాల దిశ మార్చేందుకు, పరిష్కారంలో భాగమయ్యేందుకు కొత్త తరం పెద్దఎత్తున ముందుకొచ్చారు. కొత్త కోణంలో ఉద్యమాన్ని నిర్వహించారు. వీళ్లు జెండాలో మోసే కూలీలుకారు, ఏ నేత కొడుకుల్లో, కూతుళ్లో కారు, జాతికి దిశానిర్దేశం చేయగల సామర్థ్యం గల ఎజెండాలో భాగస్వాములైన యువనేతలు. మలిదశలో వీరి పాత్ర మరింత క్రియాశీలకం కావాలి. చదువుకుంటూనే, పనిచేసుకుంటూనే ఏడాదికి కొన్ని రోజులు గ్రామాలలోకి వెళ్లి అక్కడిపరిస్థితులను అధ్యయనం చేసి మార్పు కోసం విద్యార్థులు, యువత కదలాలి. అప్పుడు ఖచ్చితంగా 2014 ఎన్నికలు సురాజ్య ఎజెండా చుట్టూనే తిరుగుతాయి. దానర్థం, ఇప్పటిదాకా పార్టీలు, వాటి నేతలు, వారి కుటుంబాల గురించి, తాత్కాలిక తాయిలాల గురించే ఎక్కువగా ఆలోచిస్తున్న ప్రజలు, ఇక క్రమంగా తమ ఓటుకు సురాజ్యాన్ని డిమాండ్ చేయటం మొదలుపెడతారు. అంతిమంగా ప్రజలే ప్రభువులు. బాధ్యత తీసుకోవాల్సింది వారే. ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యం. ■

**సుపరిపాలన పౌరహక్కు- సురాజ్యం మన జన్మహక్కు**

# మొగమాటంలేని విమర్శకుడు



## సాహితీ విమర్శకులు ఆర్వియార్‌కు నివాళి

కొంతమంది అదృష్టవంతులకి వృత్తి, ప్రవృత్తీ ఒకటే. ఈ డిసెంబర్ 15న హైదరాబాద్‌లో కన్నుమూసిన రాళ్ళభండి వెంకటేశ్వరరావు – 'ఆర్వియార్' – అలాంటి అదృష్టవంతుల్లో ఒకరు. వృత్తిరీత్యా బోధకుడయిన ఆర్వియార్ ప్రవృత్తి సైతం అదే. అందుకే అందరూ ఆయన్ను ఆర్వియార్ మేస్టారు అనేవారు. తను చదివిన గొప్ప గొప్ప రచనలను యువమిత్రులకు పరిచయం చెయ్యడం ఆర్వియార్‌కు అభిమాన క్రీడ. శ్రీ శ్రీ, గురజాడ, కొడవటిగంటి , రా.రా., చలం, మామ్, జాయ్స్, ఇలియట్, తదితర 'జెయింట్స్' గురించి కళ్లు మెరిపిస్తూ చెప్పే ఆర్వియార్ అతిశయోక్తిని అలంకారంగా కూడా వాడేవారు కాదు. మార్క్స్, ఎంగెల్స్ రచనలను – గైడ్ల సహాయం లేకుండా – చదవమని ప్రోత్సహించడం ఆర్వియార్ చేసిపోయిన మహోపకారం. వేదాల దగ్గిరనుంచి మనుస్మృతి దాకా 'సెమినల్ వర్క్స్' అన్నీ తప్పకుండా పూర్తి పాఠాలే చదవాలని ఆయన చెప్పేవారు.

1939 నవంబర్‌లో, పశ్చిమగోదావరి జిల్లా పెద్దేవంలో పుట్టిన ఆర్వియార్ సుమారు అయిదు దశాబ్దాల కాలం విమర్శలూ, సమీక్షలూ, అనువాదాలూ చెయ్యడమే కాకుండా అనేక సంవత్సరాలపాటు 'పనికొచ్చే ముక్క' పేరిట ఓ కాలమ్ కూడా రాశారు. 'సంవేదన' సాహిత్య పత్రిక నడపడంలో రా.రాకు కుడిభుజంగా వ్యవహరించారు. కడప, పెంటపాడు, సూర్యాపేట ప్రభుత్వ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా పనిచేసిన ఆర్వియార్ 1990 దశకం చివర్లో నల్గొండ జిల్లాలోని రామన్నపేట డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్‌గా రిటయిరయ్యారు. మధ్యలో దశాబ్దకాలానికి పైగా మాస్కోలోని ప్రగతి, రాదుగ ప్రచురణ సంస్థల్లో అనువాదకుడిగా కూడా పనిచేశారు. సోవియెట్ అనుభవాలను 'తొలగిన స్వర్గం!' పేరిట గ్రంథస్తం చేశారు కూడా. 'అనువాదం అన్నది కత్తిమీద సాము' అన్న ఆర్వియార్ మాట, స్వానుభవం నుంచి తన్నుకొచ్చిన ఊట. అనువాద కళలోని సమస్యలూ, సమాధానాలూ వివరిస్తూ ఆయన రాసిన 'అనువాదాలు – ఆవిష్కరణలు – అవస్థలు' అనే పుస్తకం ఓ పరిశోధన గ్రంథంలా సాగింది. 173 పేజీల ఆ పుస్తకం ఆర్వియార్ 150వ ప్రచురణ. సంస్కృతం నుంచి తెలుగులోకి జరిగిన 'అనుసృజన' గురించే కాక, ఇంగ్లిష్ నుంచి జరిగిన అనువాదాల గురించి కూడా ఈ పుస్తకంలో సోదాహరణంగా విరించారు.

శ్రీశ్రీ, గురజాడల తర్వాత ఆర్వియార్ తరచుగా కోట్ చేసే కవి గజ్జెల మల్లారెడ్డి కానీ, అదే మల్లారెడ్డి రాసిన 'శంఖారావం' కవితా సంకలనాన్ని ఇదే ఆర్వియార్ 'మాత్రాబద్ధ శంఖారావం' పేరిట 'సంవేదన'లో చీల్చిచెండాడేశారు. సాహిత్యవిమర్శ సొంత వ్యవహారం కాదని నమ్మినవాళ్లు మాత్రమే అలా చెయ్యగలరు! ఇలాంటివాళ్ల సంఖ్య నానాటికీ తక్కువయిపోవడం ఓ విషాదం.

**- మందలపర్తి కిషోర్**

## లోక్‌సత్తా టైమ్స్ సంతాపం

సాహిత్య విమర్శకుడుగా, అనువాదకుడుగా, 150కి పైగా రచనలను ప్రచురించిన బహుముఖ గ్రంథకర్తగా తెలుగుసాహిత్యానికి ఎనలేని కృషి చేసిన ఆర్వియార్‌కు లోక్‌సత్తా టైమ్స్ నివాళులర్పిస్తున్నది. టైమ్స్ పత్రికలో ఆర్వియార్ తన రచనలను స్వేచ్ఛగా ప్రచురించుకునే అవకాశమిచ్చారు. ఆర్వియార్ అకాలమరణం తెలుగు సాహితీలోకానికి తీరనిలోటని లోక్‌సత్తా టైమ్స్ సంపాదకులు డి.వి.వి.యస్. వర్మ నివాళులర్పించారు.

# విలువలు, విధానాలు గల రాజకీయాల కోసం లోక్‌సత్తా పార్టీలో సభ్యులుగా చేరండి

## పార్టీకన్నా దేశం మిన్న......

సంప్రదాయ పార్టీలు విలువల్ని విస్మరిస్తున్నాయి. ఓట్లయావ తప్ప వాటికి విధానాల ధ్యాస లేదు. కులం, మతం, ప్రాంతం, భాషా సమస్యలు ఈ పార్టీల సంకుచిత ప్రయోజనాలకు సాధనాలవు తున్నాయి. దేశ ప్రయోజనాలకు హాని చేస్తున్నాయి.

లోక్‌సత్తా పార్టీకి విలువలు ప్రాణం-జనహిత విధానాలు ఊపిరి పార్టీ ప్రయోజనాలకన్నా దేశ ప్రయోజనాలే మిన్న అని ప్రకటించిన ఏకైక పార్టీ లోక్‌సత్తా పార్టీ.



**సభ్యులే నడిపించే పార్టీలో నాయకులుగా ఎదగండి**

## లోక్‌సత్తా దారి వేరు... తీరు వేరు

- లోక్‌సత్తా పార్టీకి సత్యం-అహింసలే ఆయుధాలు.
- సమస్యల్ని విశ్లేషించడం, మూలాలను కనుగొనడం ఆచరణ యోగ్యమైన పరిష్కారాలను అవి ప్రియమైనా, అప్రియమైనా సత్యాలనే ప్రకటిస్తుంది.
- బంద్‌లు చెయ్యదు, రాస్తారోకోలకు పాల్పడదు. ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగని రీతిలో ప్రజల్ని చైతన్యపరిచే ఉద్యమాలు సాగిస్తుంది.

## అవినీతి రహిత పాలన, మెరుగైన పౌరసేవలు

రాజకీయ అవినీతి అంతానికి తీవ్రమైన ఎన్నికల సంస్కరణలు, అవినీతి భరతం పట్టే లోక్‌పాల్ - లోకాయుక్తల ఏర్పాటు. ప్రజలకు శుద్ధి చేసిన మంచినీరు, ఈగలు, దోమలు లేని పారిశుద్ధ్యం, పక్కారోడ్లు, 24 గంటల విద్యుత్ వంటి వసతుల కల్పనకు అధికార వికేంద్రీకరణ స్థానిక ప్రభుత్వాల సాధికారత, లంచం లేకుండా ప్రభుత్వ సేవలు పొందే పౌరసేవల హక్కు చట్టం సాధించడం లక్ష్యంగా పోరాడుతుంది.

## ఎదిగే అవకాశాలతో స్వతంత్ర జీవనానికి ఎజెండా

- అందరికీ మంచి ప్రమాణాల విద్య, డబ్బు లేక ఏ బిడ్డ చదువు ఆగిపోకూడదు
- అందరికీ మంచి ప్రమాణాల వైద్యం. వైద్యానికి అప్పుల పాలు కాకూడదు
- యువతకు, మహిళలకు ప్రత్యేక ఉపాధి నైపుణ్యాలు
- రైతులకు లాభసాటి వ్యవసాయం
- కఠినంగా మద్యనియంత్రణ అమలు

# లోక్‌సత్తా పార్టీలో చేరండి ఇక్కడ వారసులు లేరు మీరే సభ్యులు మీరే నాయకులు



- సమాజం చుట్టూ తిరగాల్సిన రాజకీయ పార్టీలు ఇప్పుడు కుటుంబాల చుట్టూ, వారసుల చుట్టూ తిరుగుతున్నాయి. లోక్‌సత్తా పార్టీ ఏ ఒక్కరి ప్రయివేటు ఆస్తి కాదు. ఇక్కడ వారసులు లేరు. ఇది సభ్యుల పార్టీ, వారే నిర్వహించుకునే పార్టీ. సభ్యులు ఎన్నుకున్న వారే నాయకులు.

  మీరూ సభ్యులుగా చేరండి... పార్టీకి సేవలందించండి. నాకులుగా ఎదగండి.

**స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల అధారిటీ**

- అంతర్గత ఎన్నికల కోసం ఎన్నికల నిర్వహణలో అనుభవం వున్న పార్టీయేతర ప్రముఖులతో ఒక స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల అధారిటీని లోక్‌సత్తా పార్టీ ఏర్పాటు చేసింది. వీరే అంతర్గత ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహిస్తారు.
- కొత్త రాజకీయం కోసం అందరూ సభ్యులుగా చేరండి లోక్‌సత్తాలో నాయకులుగా ఎదగండి.

## లోక్‌సత్తా టైమ్స్ సురాజ్యం ప్రత్యేక సంచిక

**లోక్‌సత్తా టైమ్స్ రిపబ్లిక్ డే సందర్భంగా సురాజ్య ఉద్యమ ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నాం. సురాజ్య ఉద్యమంపై ప్రత్యేక వ్యాసాలు, ఉద్యమ వార్తలు, ఫొటోలతో రూపొందిస్తున్నాం.**

**జనవరి 20తేదీలోగా ఈ ప్రత్యేక సంచికకు ప్రకటనలు ఇచ్చి మీ సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరుతున్నాం.**

### ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్ | మల్టీకలర్ |
|---|---|---|
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | - | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

*"లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

accountsdept@loksatta.org loksattatimeslsp@gmail.com

సూచన: మీరు, మీ స్నేహితులు ఎవరైనా లోక్‌సత్తా పార్టీలో చేరదలచుకుంటే ఇక్కడ పొందుపరచిన సభ్యత్వ ఫారాన్ని ఉపయోగించుకోవచ్చును. పూరించిన దరఖాస్తును ఇం.నం. 8-2-674బి/2/9, ప్లాట్ నం. 93హ్యాపీవ్యాలీ, రోడ్‌నం.13ఎ, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034 రాష్ట్ర కార్యాలయానికి పంపించండి.

APPLICATION NO.:
LSP/PRI/

**Rs. 100/-for 3 Years.**
(Rupees one hundred only, for three years)

# LOK SATTA PARTY
**New Politics for a New Generation**

## ACTIVE MEMBERSHIP
**Application Form**

PHOTO

FULL NAME
.................................................................................
FAMILY NAME NAME

### PERSONAL DETAILS

DATE OF BIRTH : ____/____/________ (dd / mm / yyyy)

GENDER: M ☐ F ☐

MARITAL STATUS:
☐ Single ☐ Married

SOCIAL CATEGORY (for statistic purpose only)
☐ O.C ☐ S.C ☐ S.T
☐ B.C ☐

EDUCATIONAL QUALIFICATION : ____________

PROFESSION: ____________

GROSS ANNUAL INCOME: ____________

### CONTACT DETAILS

H.NO: ____________ STREET NAME: ____________

AREA: ____________ PIN: ____________

MANDAL/ DIVISION: ____________ DISTRICT : ____________

ASSEMBLY CONSTITUENCY: ____________

POLING STATION NAME / No. : ____________ STATE: ____________

TEL: ____________ MOBILE: ____________

EMAIL: ____________

Referred by: ____________

His/Her ID No.: ____________

**Volunteer Name :** ____________

Ph. No. : ____________ Signature: ____________

**UNDERTAKING**

I confirm that the information furnished above is true to the best of my knowledge and that I read the terms & conditions set forth in the membership document and I shall abide by the same and shall be subject to the disciplinary code of the party. I affirm that I do not have any criminal record on me. I have paid the prescribed membership fee.

DATE: ____________ SIGNATURE: ____________

# అభివృద్ధికి అవినీతే అడ్డు



**తణుకు**

స్వర్ణగడప వంటి భారతదేశం అవినీతి బారిన పడి అభివృద్ధి కుంటుపడిపోతోందని, ఈ రుగ్మతను కూకటి వేళ్లతో పెకలించేందుకు యువత ముందుకు రావాలని సురాజ్య ఉద్యమ అధ్యక్షుడు డాక్టర్ తాతిన రామబ్రహ్మం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అవరణలో విద్యార్థులతో సురాజ్య ఉద్యమ సభ ఏర్పాటు చేశారు.

సురాజ్య ఉద్యమానికి మద్దతుగా 23 విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు వేలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా రామబ్రహ్మం మాట్లాడుతూ పౌరులందరికీ సమానత్వం, సమాన హక్కులు కలిగి ఉండేందుకు సురాజ్య ఉద్యమాన్ని స్థాపించామన్నారు. సమాజంలో పేరుకుపోయిన అవినీతి వల్ల రాబోయే రోజుల్లో అభివృద్ధి ఫలాలు యువతకు అందకుండా పోతాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా భారతదేశం ఎదగకపోవడం దారుణమని పేర్కొన్నారు. లంచం ఇచ్చేవారిలోను, తీసుకునేవారిలోనూ మార్పు తీసుకువచ్చిన రోజే అసలైన సురాజ్యం లభిస్తుందన్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు బోధనలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న అవినీతిపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల వ్యవస్థాపకుడు, కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ విషవృక్షంలా విస్తరించిన అవినీతి వల్ల విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందడం లేదన్నారు. సమాజం ఇలానే కొనసాగితే యువత భవితవ్యం సందిగ్ధంలో పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయమని, యువత అవినీతి అంతానికి నడుంకట్టాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ అవినీతితో ప్రజానీకం అతలాకుతలమవుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. దేశసంపద అవినీతి పాలై భావి యువతకు అందని ద్రాక్షలా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నందిగం సుధాకర్, ఆకుల వెంకటేశ్వరరావు, ప్రగతి రాజా, అనపర్తి ప్రకాశరావు, బోయపాటి రామలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, తాతపూడి మారుతీరావు, ఎం.ఎస్.కే. చైతన్య, వంకా వెంకటరామదాసు, కస్తూరి, ఎం.రాజేశేఖర్, తమరావు శివశంకర్, బెల్లంకొండ శ్రీనివాస్, పట్టణానికి చెందిన కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసాపురంలో

## లోక్‌సత్తా పార్టీ కార్యాలయం ప్రారంభం

స్థానిక రాయపేటలో పెన్నత్స బాపిరాజు భవనంలో నరసాపురం నియోజకవర్గంలో లోక్‌సత్తా పార్టీ కార్యాలయాన్ని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డా॥ఎన్.నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, ఎన్.సూర్యచంద్రరావు, మన్నేపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరుల భరతం పట్టాలి : సురాజ్య దీక్షలు

## ఎమ్మెల్యే అశోక్ గజపతిరాజు మద్దతు

**విజయనగరం**

అవినీతి పరులను కాపాడటం కూడా అవినీతిని ప్రోత్సహించడమేనన్న విషయాన్ని అందరూ గ్రహించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్సు కూడలిలో సురాజ్య ఉద్యమకారులు చేపట్టిన నిరాహారదీక్షను అశోక్ గజపతిరాజు ప్రారంభించి దీక్షకు సంఘీభావాన్ని ప్రకటించారు. సురాజ్య ఉద్యమ అధ్యక్షుడు డా॥ఎం.వెంకటేశ్వర్రావును ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు అభినందించారు. తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి జగదీస్, నాలుగెస్సులరాజు, ఏపీ ఎన్.జి.ఓ.సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రరావులు ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. దీక్షలో ఉద్యమ నాయకులు మజ్జి కాంతారావు, పి.వి.వి.గోపాలరాజు, అనంతలక్ష్మి, దయానంద్, సుక్రాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి సంఘీభావం తెలుపుతున్నట్లు భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాళలపాటి సన్యాసిరాజు, బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కెకెఎం రాజు, గోపాలరాజు, మజ్జి కాంతరావు తదితరులు పాల్గొన్నారు.




**అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం** సందర్భంగా చేపట్టిన సంతకాల సేకరణలో విజయనగరం శాసనసభ్యుడు అశోక్ గజపతిరాజు మొదటి సంతకం చేశారు. అవినీతి దిష్టిబొమ్మను కార్యకర్తలు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు భీశెట్టి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం రావాలి

నిరాహార దీక్ష ముగింపు సందర్భంగా విజయనగరం పట్టణంలో విద్యార్థులు, పురప్రముఖులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంపెక్స్ కూడలి నుంచి కోట బాలాజీ కూడలి, మూడులాంతర్లు, గంటస్తంభం, అంబటిసత్రం మీదుగా అధిక సంఖ్యలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జేవీవీ, రోటరీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు పార్టీ ప్రతినిధులు మజ్జి కాంతారావు, శివరామారావు, రాయిపద్మావతి, సుభద్రాదేవి, చింతపూడి, తేజ, ఎర్రిబాబు, భాస్కర్, పవన్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తిదాయకం.. సురాజ్యఉద్యమం

## ఎమ్మెల్సీ దాడి వీరభద్రరావు మద్దతు



## విశాఖపట్టణం

అవినీతిలో కూరుకుపోయి రాజకీయాలు భ్రష్టుపట్టిపోతున్న తరుణంలో లోక్‌సత్తా పార్టీ సురాజ్య ఉద్యమం చేపట్టడం స్ఫూర్తిదాయకమని శాసనమండలి ప్రతిపక్ష నేత దాడి వీరభద్రరావు అన్నారు. సుపరిపాలన కోసమే సురాజ్య ఉద్యమం అంటూ జీవీ ఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద లోక్‌సత్తా రాష్ట్ర కమిటీ సభ్యుడు భీశెట్టి బాబ్జీ సారథ్యంలో చేపట్టిన 72 గంటల నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. దాడి వీరభద్రరావు మాట్లాడుతూ, లంచాలు ఇస్తే తప్ప ఏ పనీ జరగని దుస్థితికి రాష్ట్రం చేరుకుందని, అవినీతిని అరికట్టాలంటే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌సత్తా చేపట్టిన ఈ కార్యక్రమానికి టీడీపీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సురాజ్య ఉద్యమం ఏర్పడిందన్నారు. సురాజ్య ఉద్యమం స్వతంత్ర జీవనాన్ని, ఆత్మగౌరవాన్ని ఇచ్చే రాజకీయం కావాలన్నారు. అవినీతిపరుల భరతం పట్టే వ్యవస్థను మనం సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీక్షలో ఉద్యమ నాయకులు కళ్లు చిదంబరం, ఎం.ఎస్.ఎన్.మూర్తి, రెడ్డిలక్ష్మినాయుడు, శ్రీదేవీ, రవికిరణ్, బీహరీలాల్, సురేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

### సురాజ్య దీక్షకు ప్రముఖుల మద్దతు

ఏయూ మాజీ వీసీ ఆచార్య కేవీ రమణ మాట్లాడుతూ ప్రజాధనం, దేశ సంపదను అధికారం అండతో రాజకీయ నేతలు కొల్లగొడుతున్నారన్నారు. రాజకీయాలు వారసత్వపరం కావడం శోచనీయమన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జేవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎదగడానికి, బతకడానికి మధ్య తేడాను ప్రజలకు తెలీయకుండా రాజకీయ పార్టీలు చేశాయన్నారు.

విరసం రాష్ట్ర నేత చలసాని ప్రసాద్ మాట్లాడుతూ అవినీతిని రూపుమాపేందుకు సురాజ్య ఉద్యమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చైతన్య స్రవంతి నిర్వాహకురాలు శిరీన్ రెహమాన్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి ఆదిబాబు, సీపిఐ నగర కార్యదర్శి మరుపెళ్ళ పైడిరాజు తదితరులు మద్దతు తెలిపారు.

# సురాజ్య ఉద్యమ దీక్షలు




లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్‌కు మద్దతుగా నంద్యాలలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సురాజ్య ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. కమిటీ నాయకులు పి.నారాయణ, జి.వెంగళరెడ్డి, ఎన్.ఏ. హమీద్, కె.పుల్లారెడ్డి, దాస్, పి.ప్రభాకర్, ఎన్.నారాయణ, ఆర్‌కే.చైతన్య, ప్రసాద్‌రెడ్డి, విజయకుమార్, ఎస్.ఇక్బాల్ పాల్గొన్నారు. బలమైన లోకాయుక్త పౌరసేవా హక్కుల చట్టం, స్థానిక సంస్థలకు పదిశాతం బడ్జెట్, రాజకీయ ఎన్నికల సంస్కరణలు లక్ష్యంగా ఈ ఉద్యమం చేస్తున్నట్లు ఉద్యమ కమిటీ కన్వీనర్ ఎస్.ఏ.మజీద్ తెలిపారు. దీక్షలకు వైకాపా, భాజపా, తెదేపా, సీపీఎం పార్టీలతో పాటు ఆవాజ్ కమిటీ నాయకులు, రాష్ట్ర రైతుసమాఖ్య కార్యదర్శి బొజ్జా దశరథరామిరెడ్డి, నేషనల్ విద్యాసంస్థల అధినేత ఇంతియాజ్ అహమ్మద్, శాస్త్రవేత్త రవీంధ్రనాద్, ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు ఆర్.మధుసూదన్, భూపల్‌రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర నాయకులు ఓంకార్, జగన్నాథరెడ్డి, నంద్యాల సురాజ్య కమిటీ అధ్యక్షులు వి.రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎం.వీ.సత్యనారాయణ, కార్యదర్శి వేణుగోపాల నాయుడు, గౌరవాధ్యక్షులు తాళ్లపల్లి వీరయ్య, ఉపాధ్యక్షులు సి.రాజమోహన్‌రావులు ఈ దీక్షలకు నేతృత్వం వహించారు.

**నంద్యాల**

# నంద్యాలలో కదం తొక్కిన విద్యార్థులు




అవినీతి అంతం, ప్రజలచైతన్యంతోనే సాధ్యం అని సురాజ్య లక్ష్యాలను ప్రజలల్లో చేరవేసేందుకు భావిభారత పౌరులైన విద్యార్థులు బాధ్యత, యువత ధ్యేయంగా నంద్యాల కళాశాల, నేషనల్, రావూస్ డిగ్రీకళాశాలల విద్యార్థులతో సురాజ్య మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ మార్చ్‌లో కమిటీ అధ్యక్షులు వి.రామచంద్రరావు, ఉపాధ్యక్షులు బి.శంకరయ్య, ప్రధానకార్యదర్శి ఎమ్.వి.సత్యనారాయణ, కమిటీ సభ్యులు జి.వెంగళరెడ్డి, కె.పుల్లారెడ్డి, పి.ప్రభాకర్, ఎన్.ఎ.హమీద్, రాజమోహన్‌రావు, యస్.పి.దాస్, పి.విజయ్‌కుమార్, ఆర్.మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

# జేపీకి మద్దతుగా జనచైతన్య నిరాహారదీక్ష




## చిలకలూరిపేట

మెరుగైన సమాజం కోసం సురాజ్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సురాజ్య ఉద్యమ జిల్లా కన్వీనర్ పిజె రామ్మూర్తి, కన్వీనర్ లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు జయప్రకాష్‌నారాయణ్ సురాజ్య ఉద్యమసాధన కోసం తలపెట్టిన మూడు రోజుల జనచైతన్య దీక్షకు మద్దతుగా సురాజ్య ఉద్యమ నాయకులు పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో ఒక రోజు నిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షలో పాల్గొన్న రామ్మూర్తి మాట్లాడుతూ నేడు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి, పాలనలో అంతులేని దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. ఒకసారి పదవుల్లోకి వచ్చాక పెట్టిన పెట్టుబడి పది, వందరెట్లు ఆర్జించటమే రాజకీయ లక్ష్యమన్నారు. సురాజ్య ఉద్యమ నియోజకవర్గ కన్వీనర్ మాదాసు బానుప్రసాద్ మాట్లాడుతూ ఈనాటి వ్యాపార, పెత్తందారి రాజకీయ సంస్కృతిని అంతం చేసి ప్రజాస్వామ్య రాజకీయాన్ని ప్రతిష్ఠంచాలనే లక్ష్యంతో సురాజ్య ఉద్యమం పనిచేస్తుందని తెలిపారు. ఈ దీక్షలో సురాజ్య ఉద్యమ నాయకులు భానుప్రసాద్, మురికి పూడి ప్రసాద్, కామినేని అంజనేయులు, షేక్ ఖాదర్, సాదిక్, శివరామ్మూర్తి, అలంకార్ మోహన్, ఆరాధ్యుల రామకృష్ణా, షేక్ కమల్‌హసన్‌లు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, లంకా ఆదిరెడ్డి, ఆలా దాసునయన, పేలూరి యమ్‌బిట్‌సుభానీమేస్త్రీ, భవనం కోటిరెడ్డి, తోటకూర వెంకటనారాయణ, అలంగార్ మోహన్, ఆరాధ్యుల రామకృష్ణా, యమ్‌డి యూనఫ్ ఆలీ, పి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అంతంతోనే అందరి అభివృద్ధి

## అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం

## జహీరాబాద్

అంతర్జాతీయ అవినీతి దినోత్సవం లోక్‌సత్తా పార్టీ మరియు యువసత్తా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఐ.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థలో మానవహక్కులకు భంగం కలుగుతుందన్నారు. డబ్బుతో ఏ పనైనా అయిపోతుందనే భావన ప్రజలందరిలో బలంగా నాటుకుపోయిందన్నారు. సమాజంలో అందరి అభివృద్ధి జరగాలంటే అవినీతి అంతమొందించడమే మన అందరి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం ప్రజలు కొంతవరకు చైతన్యం పెరిగినా అధికారులు సహకరించకపోవడం వల్ల అన్యాయానికి గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువసత్తా అధ్యక్షులు శ్రీధర్, జహీరాబాద్ నియోజక వర్గ అధ్యక్షులు ఇస్మాయిల్, మాలమహానాడు రాష్ట్రకార్యదర్శి ఇస్మాయిల్ అప్ప, మానవహక్కుల జిల్లా కమిటీ సి.హెచ్.ప్రవీణ్, యువసత్తా జెడ్.హెచ్.బి.అధ్యక్షులు సంఘమేశ్వర్, సయిఫ్, మోజెస్, విద్యాసాగర్, సునీల్, విజయ్‌లు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



**గుంతకల్లు**

దేశంలో అవినీతి నిర్మూలనకు బాధ్యత గల ప్రతి పౌరుడు నడుంబిగించాల్సిన సమయం ఆసన్నమైందని గుంతకల్లు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జీ.దేవేంద్రప్ప, లోక్‌సత్తా పార్టీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నన్నపోడ మలురామ్మోహన్‌లు పిలుపునిచ్చారు. పట్టణంలో సురాజ్య కమిటీ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీనుద్దేశించి వక్తలు మాట్లాడుతూ దేశంలో రాజకీయాలు డబ్బు సంచుల, నేరచరితులపైనా ఆధారపడి నడుస్తోందని వ్యాఖ్యా నించారు. కార్యక్రమంలో బీఎస్‌పీ.గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు, మాజీ కౌన్సిలర్ అంజి, నాయకులు దశరథరామ్, బండయ్యగౌడ్, క్రిష్ణమూర్తి, మస్తానప్ప, ధనుంజయలు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని** పురస్కరించుకొని లోక్‌సత్తా నాయకులు స్థానిక ట్రావెల్లర్స్ బంగ్లా సర్కిల్‌లో అవినీతి దిష్టి బొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు మహమ్మద్‌గౌస్, చంద్రశేఖర్, సురేంద్ర, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**పత్తికొండ**

అవినీతిరహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని సురాజ్య ఉద్యమ కన్వీనర్ ఆనంద్‌ఆచారి పిలుపునిచ్చారు. లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్‌నారాయణ్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో జనచైతన్య దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆనంద్ ఆచారి మాట్లాడుతూ అందరికీ ఎదిగే అవకాశాల కోసం సురాజ్యం రావాలన్నారు. దీక్షకు సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు అశోక్‌కుమార్, తిరుపాల్, తిమ్మయ్య చౌదరిలతో పాటు పలువురు నేతలు మద్దతు తెలిపారు. ఉద్యమ కన్వీనర్‌తో పాటు సభ్యులు ఎస్.ప్రసాద్, లక్ష్మణస్వామి, కె.శ్రీనివాసులు, రంగస్వామి, రాఘవేంద్ర, మద్దిలేటి, నజీర్ కూర్చొన్నారు. సాయంత్రం లోక్‌సత్తా పార్టీ మాజీ నాయకుడు హనుమంతనాయుడు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

# జేపీ దీక్షకు మద్దతుగా నిరాహార దీక్ష



## రాజమండ్రి

మీ కోసం, నా కోసం, మనందరి ఉద్యమం సుపరిపాలన కోసమంటూ ఈ నెల 5వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద లోక్‌సత్తా అధినేత డా॥జయప్రకాష్ నారాయణ్ నిరాహారదీక్ష చేస్తున్న దీక్షకు మద్దతుగా రాజమండ్రి నగరంలోని కోట గుమ్మం సెంటర్‌లో శ్రీగాయత్రి విశ్వకర్మ ధర్మ ప్రచార సంఘం సభ్యులు నిరాహారదీక్షను చేపట్టారు. సంఘం పీఠాధిపతులైన ఆచార్య విశ్వకర్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నాయకులు స్వార్థంతో సమాజాన్ని భ్రష్టుపట్టించి వ్యవస్థ విధానాలను మార్చేస్తున్నారని దుయ్యబట్టారు. నూతన రాజకీయాలతో స్వచ్ఛతగల నాయకులను శాసనసభకు పంపించే లక్ష్యంగా నిర్ణయించి అందుకు చిత్తశుద్ధితో దీక్షపట్టిన జయప్రకాష్‌నారాయణకు మద్దతుగా నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ పర్యవేక్షణను డా॥వి.వి.రామారావు, పలువురు సభ్యులు చేపట్టిన కార్యక్రమంలో మాజీ సరిహద్దు భద్రతాబగాల సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

---

# భీమవరంలో సురాజ్య దీక్ష



సురాజ్య ఉద్యమంలో భాగంగా భీమవరంలో తేదీ 07.12.2012వ తేదీన సురాజ్య ఉద్యమ సంఘీభావ దీక్ష నిర్వహించడం జరిగినది. అందులో పలువురు సురాజ్య ఉద్యమ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాం. ఇందులో ఈ క్రింది కార్యకర్తలు మరియు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మంతెన కృష్ణంరాజు, ఎన్.భాస్కరరాజు, యన్.జానకిరామరాజు, డి.విజయ బంగార్రాజు, కె.రవిశంకర్, జవ్వాది సత్తిబాబు, ప్రేమ్ చంద్‌నాయక్, ఎమ్.ఎస్.ఎన్. మూర్తి, ఐ.వి.రామరాజు, బాలేసు, నాగలింగమూర్తి, నాగమోన సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలనకు కొత్త లోకాయుక్త చట్టం

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మద్దతు



### పాల్వంచ

సురాజ్య స్థాపన కోసం హైదరాబాద్‌లో రిలేనిరాహార దీక్షలు చేస్తున్న డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్‌కు మద్దతుగా పాల్వంచలో లోక్‌సత్తా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఎదుట నిర్వహించిన దీక్ష శిబిరాన్ని కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ కొత్త లోకాయుక్త చట్టం ద్వారా అవినీతిలేని పాలనకు ఉపయోగపడు తుందన్నారు. దీక్ష శిబిరాన్ని ప్రముఖ వైద్యుడు రామ్మోహన్‌రావు ప్రారంభించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చారుగండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. దీక్షల్లో కూర్చున్న ఆర్.శంకర్, శనగ రాంచందర్, కరుణాకర్, ప్రవీణ్‌కుమార్, రాజేందర్, కృష్ణ, రామకృష్ణ, ఉమేష్‌రెడ్డి లకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవ, కాత్వాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు వడ్లమూడి పూర్ణ, టీఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, ఎమ్మార్పీఎస్‌లకు చెందిన నాయకులు సంఘీభావం తెలిపారు.

**విద్యార్థుల ర్యాలీ**

ఈ సందర్భంగా కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మార్కెట్‌లో భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజనీకాంత్, ఎస్.శ్రీను, పగిళ లు పాల్గొన్నారు.

# అవినీతి అంతానికై జన చైతన్యదీక్ష



### నందికొట్కూర్

అవినీతి నిర్మూలనకు పోరాటం చేయాలని సురాజ్యకమిటీ జిల్లా కన్వీనర్ అనీల్‌కుమార్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సురాజ్య జనచైతన్య దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలో ఆ కమిటీ ప్రెసిడెంట్ మురళీ క్రిష్ణ, సభ్యులు షరీఫ్, రహమాన్, తేజేశ్వర్ రెడ్డి, జయరాం, చెన్నయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు లోకాయుక్త చట్టాలను ఆమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ దానం రాజుకు వినతి పత్రం అందజేశారు. ఆ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సురాజ్య ఉద్యమానికి మద్దతు పలకాలి

## నరసరావుపేట



సురాజ్య ఉద్యమం చేస్తున్న పోరాటానికి అన్నీ వర్గాల ప్రజలు మద్దతు తెలియ జేయాలని జిల్లా అధ్యక్షుడు వల్లెపు కృపారావు కోరారు. కేబీఆర్ కాంప్లెక్స్ పక్కగా సురాజ్య కమిటీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లెపు కృపారావు, ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణరెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షులు కాకుమాను వెంకటకోటేశ్వరరావు, కార్యదర్శి అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, పార్లమెంటు కన్వీనర్ చిరు మామిళ్ళరాము, కిషోర్‌స్వామి, నాగసరపు ఆంజనేయులు, సీపీఐ సీనియర్ నాయకులు సీహెచ్‌ఎల్ కాంతారావు, ఏరియా కార్యదర్శి కాసా రాంబాబు, షేక్ సైదాలు, భారత కళాశాల ప్రిన్సిపల్ కోటిరెడ్డి తమ విద్యార్థులతో శిబిరానికి వచ్చి మద్దతు పలికారు. దీక్షలో కూర్చున బొబ్బా ఆదినారాయణ, తిరుమలశెట్టి సాంబశివరావు, కె.లలితకుమారి, ఎంవీ నారాయణను వారు అభినందించారు. అవినీతి వ్యతిరేక ఫొటో ప్రదర్శన నిర్వహిస్తామని కన్వీనర్ ఈదర ఈదర గోపీచంద్ చెప్పారు. కార్యక్రమంలో వై.మధు, జి.వెంకటేశ్వర్లు, న్యాయవాది కొత్త రామ్మోహన్, బి.వేణుగోపాలరావు, ఆళ్ళ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# వికారాబాద్‌లో 3 రోజలు జనచైతన్య దీక్షలు

## వికారాబాద్

సురాజ్య ఉద్యమం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చేస్తున్న జనచైతన్య దీక్షకు మద్దతుగా వికారాబాద్ సురాజ్య ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 5,6,7, మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు జరిగాయి ఇందులో మొదటి రోజు వికారాబాదు కమిటీ అధ్యక్షులు సి.హెచ్. తరుణ్‌గారు, ఉపాధ్యక్షులు, ఎమ్.నరసింహ రెడ్డి , కార్యదర్శి, సి.జగదీష్, సంయుక్త కార్యదర్శులు మయూర్ ఠాకూర్, జాకీర్ మొహియోద్దిన్, ఆర్గనైజర్ కె.సత్యం, సభ్యులు, కె.వెంకటేస్, కె.చంద్రయ్య, పి.నారాయణలు చేయగా రెండవ రోజునుంచి కన్వీనర్ పి.వి.రావు దీక్షలో పాల్గొని రెండు రోజులు దీక్ష చేశారు. ఈ దీక్షకు ఎస్.ఎ.పి.కాలేజీ ప్రిన్సిపాల్ టి.వీరయ్య గారు, యునిక్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ గారు, మాజీ జడ్.పి.టి.సి. మహిపాల్‌రెడ్డి గారు, మాజీ ఎమ్.పి.టి.సి. టి.సంగమేశ్వర్ గారు, తెలంగాణ జె.ఎ.సి. పట్టణ కన్వీనర్ టి.నర్సిములు గారు, పిల్లల హక్కుల పరిరక్షణ హక్కుల వేదిక కన్వీనర్ బి.శివరాజ్‌గారు, ఎమ్.వి.ఎఫ్. నాయకులు వెంకట్ మరియు జాన్‌గార్లు, ఎమ్.ఆర్.పి.యస్.జిల్లా ఉపాధ్యక్షులు రాములు గారు, ఎమ్.ఆర్.పి.ఎస్ మండల కార్యదర్శి జంగయ్యా గారు, మాదిగ విద్యార్థి సంగం నాయకులు సురేష్‌నర్సిములు, ఎ.బి.వి.పి.సభ్యులు మహిపాల్ రెడ్డి, లావా రెడ్డి మరియు ఇతర విద్యార్థులు సామాజిక వేత్తలు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

# శృంగవరపు కోటలో సురాజ్య ఉద్యమ దీక్షలు

## ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సంఘీభావం




శృంగవరపుకోట దేవీబొమ్మ జంక్షన్‌లో లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సురాజ్య ఉద్యమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలకు వామపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న లోక్‌సత్తా నేతలు సుర్యారావు, రత్నాకర్, తదితరులకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇందుకూరి రఘురాజు, సీపీఐ జిల్లా నాయకుడు పి.కామేశ్వరావు, బహుజన సమాజ్‌పార్టీ నేతలు ఉదయ్‌బాస్కర్, గుదే ముత్యాలరావు సంఘీభావం తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాల్సిన అవసరం వుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సురాజ్య దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయవరపు చంద్రశేఖర్ వున్నారు.

# జేపీ దీక్షకు మద్దతుగా ఎల్. కోటలో సభ

ప్రభుత్వ సేవలకు ప్రజలు హక్కుగా పొందడానికి, సిటిజన్స్ ఛార్టర్లకు చట్టబద్ధత కల్పించటం కొరకు లోక్‌సత్తా పార్టీ అధినేత రాష్ట్ర రాజదానిలో నిర్వహిస్తున్న దీక్షకు సంఘీభావం తెలుపుతున్నట్లు లోక్‌సత్తా పార్టీ మండల అధ్యక్షుడుదొడ్డి నాగర్జున అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘీభావ సభలో ఆయన మాట్లాడుతూ పౌరసేవల హక్కు చట్టాన్ని సాధించటం, అవినీతి భారతంపట్టే లోకాయుక్త చట్టం సాధించటం, మెరుగైన వ్యవస్థ కోసం, సురాజ్య ఉద్యమము కొరకు దీక్ష చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కోరలు లేని లోకాయక్తలు వున్నాయని అవి పోవాలని కోరడమైందని అన్నారు. పౌరసేవల హక్కు చట్టం కోసం ప్రజా ఉద్యమాన్ని సాగించాల్సి వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జామీ పార్టీ కార్యదర్శి ప్రతాప్ వర్మ, బండగోవింద, కొత్తపలస విద్యార్థిసత్తా అధ్యక్షులు పివి. రాంగాచారి, కాపు గంటిగ శ్రీను, దామిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

# బొబ్బిలిలో దీక్ష

సురాజ్య ఉద్యమానికి మద్దతుగా స్థానిక లోక్‌సత్తా పార్టీ నాయకులు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకురాలు పొట్నూరు లక్ష్మీ మాట్లాడుతూ అవినీతి భరతం పట్టేందుకు రాష్ట్రంలో లోకాయుక్త చట్టాన్ని తీసుకురావాలని స్థానిక సంస్థల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ నుండే నేరుగా పది శాతం నిధులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల దామోధర్‌రావు, వి.లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో సంతకాల సేకరణ

రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి ఎల్లలు దాటిపోయిందని లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌చార్జ్ వసంత్‌కుమార్ తెలిపారు. స్థానిక సోమప్ప కూడలిలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. వసంత్‌కుమార్ మాట్లాడుతూ అధికారం చుట్టూ అల్లుకున్న అవినీతితో ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతిపై ప్రజలు గళం విప్పకపోతే నష్టపోతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన అధ్యక్షుడు శేషాద్రి, రవికుమార్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని నిర్మూలిద్దాం... దేశాన్ని రక్షించుకుందాం...




**కరీంనగర్**

క్యాన్సర్‌లాగా మారి దేశాన్ని హరిస్తున్న అవినీతిని అంతమొందించడానికి విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని లోక్‌సత్తా ఉద్యమ పార్టీ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.శ్రీనివాస్, టిరాజమౌళి పేర్కొన్నారు. ఉదయం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 అంతర్జాతీయ అవినీతి దినోత్సవమని, అవినీతి నిర్మూళనకు ప్రభుత్వం ఎలాంటి చైతన్య కార్యక్రమాలు చేపట్టడం లేదని అన్నారు. వినియోగదారుల మండలి అధ్యక్షులు నారాయణ, ఫిలిం సొసైటి కార్యదర్శి ముజఫ్ఫర్, విద్యార్థులు పాల్గొన్నారు. అవినీతి అంత మైతేనే దేశాభివృద్ధి సాధ్యమని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ఎఫెక్ట్ కమిటీ సభ్యులు బెల్లి రాజయ్య అన్నారు. పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో లోక్‌సత్తా ఉద్యమ ఆధ్వర్యంలో లోక్‌సత్తా మండలశాఖ అధ్యక్షులు గూడూరి స్వామిరెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో లోక్‌సత్తా పట్టణ శాఖ అధ్యక్షులు నందకిషోర్, మండలశాఖ అధ్యక్షులు జంపాల సారంగం, లోక్‌సత్తా నాయకులు అకినపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జేపీకి మద్దతుగా నిరాహార దీక్ష

పటిష్టమైన లోక్‌పాల్ చట్టాన్ని కోరుతూ, అవినీతిని వ్యతిరేకిస్తూ లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ్ నిరాహార దీక్ష చేపట్టగా... దీనికి సంఘీభావంగా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శ్రీనివాస్, టి.రాజమౌళి మట్లాడుతూ అవినీతిని నిర్మూలించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి పెట్టడం లేదని, త్యాగధనుల కృషితో వచ్చిన స్వాతంత్ర్యం స్వాహారాజ్యంగా మారిందని పేర్కొన్నారు. అందుకే సురాజ్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజు రోజుకూ విస్తరిస్తోందని, దీంతో అనేక దుష్ఫలితాలు కల్గుతాన్నాయని, ప్రభుత్వాని ఏమాత్రం చీమకుట్టినట్లుగా లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పట్టిష్టమైన లోక్‌పల్ చట్టాన్ని తేవాలని వారు కోరారు. సురాజ్య కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు జిల్లాలోని జూనియర్, డిగ్రీ, కళాశాలల్లో, పాఠశాల్లో 20వేల మంది విద్యార్థులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఆర్ చంద్రప్రభాకర్, ఎం.గంగాధర్, ఎల్.రాజిరెడ్డి, టి.శ్రీహరి, కే.నారాయణ, ప్రకాష్ వీర్ల, ఆర్.వినయ్‌సాగర్, లక్ష్మణ్‌రావు, పి.నర్సయ్య, ఆర్. వినయ్‌కుమార్, బీ. రాజేశ్వర్‌రావు, నర్సింగారావు, వినయ్, రవికుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి

## శ్రీకాకుళం

అవినీతి రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు పోలినాయుడు పిలుపునిచ్చారు. లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ చేపట్టిన జనచైతన్య దీక్షకు మద్దతుగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయం అవరణలోని గాంధీజీ విగ్రహం వద్ద జిల్లా లోక్‌సత్తా, సురాజ్య ఉద్యమకమిటీ ఆధ్వర్యంలో సామూహిక చైతన్యదీక్ష చేపట్టారు. తొలుత గాంధీజీ విగ్రహానికి లోక్‌సత్తా పార్టీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే సురాజ్య ఉద్యమమే సరైన మార్గమన్నారు. సురాజ్య ఉద్యమానికి పాటుపడుతున్న జయప్రకాష్‌నారాయణ్‌కు మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో సురాజ్య కమిటీ అధ్యక్షుడు బరాటం రామేశ్వరరావు, తెదేపా నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, పీపీఐ జిల్లా కార్యదర్శి చాపర సుందర్‌లాల్ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూరి తిరుపతిరావు, వైకాపా నాయకులు సూరిబాబా, కిరణ్‌కుమార్, వీంద్రబాబు, బీఎస్పీ నాయకుడు వేణు, తెదేపా నాయకుడు రమణ, సిటూ నాయకుడు వీజీకేమూర్తి తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి ఆచార్య విష్ణుమూర్తి, యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు, మానవ హక్కుల సంఘం సభ్యుడు మల్లేశ్వరరావు, గజల్ గాయకుడు ప్రధాన ఆదినారాయణ, అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆచార్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సురాజ్య జ్యోతిని వెలిగిద్దాం

హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు సురాజ్య ఉద్యమం కోసం చేపడుతున్న దీక్షకు సంఘీభావంగా స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద జిల్లా కమిటీ ప్రతినిధులు సురాజ్య జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో బి.కామేశ్వరరావు, పి.అప్పారావు పాల్గొన్నారు.



# సురాజ్యంతోనే సుపరిపాలన

**శ్రీకాకుళం :** సురాజ్యసాధనతో సుపరిపాలన సాధ్యపడుతుందని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తకోట పోలినాయుడు అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో సురాజ్య ఉద్యమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రజలను రాజకీయ పార్టీలు కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని తెలిపారు. ప్రజల కనీస అవసరాలైన విద్య,వైద్యం అందించలేని దుస్థితిలో పాలకులు, ప్రభుత్వాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం యువత ముందుకు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలను కాపాడే నాయకులు ప్రస్తుతం కరువవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బరాటం కామేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో సురాజ్యం మార్చ్



లోక్‌సత్తా అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ చేపట్టిన జనచైతన్య దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా సురాజ్య ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో సురాజ్య మార్చ్ నిర్వహించారు. వివిధ కళాశాలల విధ్యార్థులతో 65 అడుగుల జాతీయ పతాకంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానగేటు నుంచి డెఅండ్‌నైట్ జంక్షన్ వరకు మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు మాట్లాడుతూ డబ్బుతో, కులంతో, పేదరికంతో నిమిత్తం లేకుండా అందరికీ ప్రమాణాలతో కూడిన చదువు, వైద్యసేవలు అందాలన్నారు. అధికారాన్ని కేంద్రీకృతం చేయకుండా ప్రజలు నివసించే చోట మంచి వసతులు కల్పన కోసం స్థానిక ప్రభుత్వాలకు అధిక నిధులు కేటాయించా లన్నారు. యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు, సురాజ్య ఉద్యమ కన్వీనర్ బరాటం కామేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి పరుల భరతం పట్టేందుకు రాష్ట్రంలో బలమైన లోకాయుక్త చట్టం, జిల్లాలకు అంబుడ్స్‌మెన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో ఓట్లు కొనుగోళ్లను అరికట్టడం, డబ్బు, మద్యం ప్రభావాలను తగ్గించి ప్రతి ఓటుకి ప్రాతినిధ్యం కల్పించే దామాషా ఎన్నికల పద్ధతి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి బి.జగదీష్, సురాజ్య ఉద్యమ నాయకులు వి.అప్పలరాజు, కె.ఎల్.నాయుడు, కె.చిన్నంనాయుడు, పి.ధనుంజయరావు, బి.రాజు, బాలకృష్ణ అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# అవినీతి అంతంతో సురాజ్యం సాధ్యమే

## పాలకొండ

దేశంలోని అవినీతి అంతంతోనే సురాజ్య సాధ్యమవుతుందని లోక్‌సత్తా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షులు జె.బాలరాజు, చిన్నంనాయుడు, పి.వైకుంఠరావు అన్నారు. లోక్‌సత్తా పార్టీ కన్వీనర్ జయప్రకాష్‌నారాయణ్‌ను రాజ్యం కోసం చేపడుతున్న నిరాహార దీక్షలకు మద్దతుగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. లోకాయుక్త లోక్‌పాల్ అమలు చేయడం ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అందరికీ విద్య, వైద్యం సక్రమంగా అందించే అవకాశం కలుగుతుందన్నారు. నెలలోరెండు రోజుల పాటు నాయకులంతా సక్రమంగా పనిచేస్తే స్వరాజ్యం సాధ్యమేనని చెప్పారు. ఏటావేలాది కోట్లు బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు గాని, అవి ప్రజలకు చేరకపోవడంతో సమపాలన సాగడం లేదన్నారు. అనంతరం కోటదుర్గమ్మ ఆలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగవంశంవీధి జంక్షన్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుమ్మిడి సంహాద్రి, డి.పాపినాయుడు, వి.రమణమూర్తి సీపీఐ నాయకులు బి.అప్పలనాయుడు, రామినాయుడు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకే సురాజ్య ఉద్యమం

**ఆముదాలవలస**

ప్రజలకు సుపరిపాలన అందించేందుకే సురాజ్య ఉద్యమం చేస్తున్నామని లోక్‌సత్తా నియోజకవర్గ కన్వీనర్ తమ్మినేని అన్నంనాయుడు తెలిపారు. అమదాలవలస పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అవినీతిని అంతమొందిస్తేనే సుపరిపాలన అందు తుందన్నారు. రానున్న ఎన్నికల్లో అవినీతి పార్టీలకు ప్రజలే అంతమొందిస్తారన్నారు, ర్యాలీలో సురాజ్య ఉద్యమ గౌరవాధ్యక్షుడు మోహనరావు, కార్యదర్శి సన్యాసప్పారావు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యులు శర్మ, రాజా పంతులు, రామోదరరావు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




**పొందూరు**

డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ చేపట్టిన జనచైతన్య దీక్షకు మద్దతుగా పొందూరులో విద్యార్థులు సురాజ్య కవాతు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కాంప్లెక్సు ఆవరణలో వారంతా మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు మాట్లాడుతూ అన్ని స్థాయిల్లో అవినీతి అంతం చేయాలని, సర్వాధికారాలు గల బలమైన లోకాయుక్త చట్టం అమలు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో రమణారావు, వైకుంఠరావు, శ్రీరామ్మూర్తి, మోహన్‌రావు, ధనుంజయ, బాలకృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో నిరాహార దీక్ష

ప్రజలు మంచి కోరే పాలన రావాలని, మనిషికి ఆత్మగౌరవం ఇచ్చే రాజకీయం కావాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. డాక్టర్ జయప్రకాష్‌నారాయణ చేపట్టిన చైతన్య దీక్షకు మద్దతుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద లోక్‌సత్తా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సంర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇది బతుకు రాజకీయమని, మనకి ఎదిగే అవకాశాలిచ్చే రాజకీయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.విష్ణుమూర్తి, రాష్ట్రయువసత్తా ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు, పార్టీజిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంధవరపు సూరిబాబు, దుప్పల రవీంద్ర, సిపిఐ, సిపియం పార్టీ నాయకులు చాపర సుందర్‌లాల్, బవిరి కృష్ణమూర్తి, బిజెపి పార్టీ నాయకులు పూడి తిరుపతి రావు, ప్రధాన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలన యువతతోనే సాధ్యం

**అరసపల్లి :** అవినీతి రహిత పాలన యువతతోనే సాధ్యమని యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాది రాంబాబు అన్నారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని సురాజ్య ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి డే అండ్‌నైట్ కూడలి వరకు అవినీతి రాక్షసి దిష్టి బొమ్మతో ర్యాలీ నిర్వహించారు. లోక్‌సత్తా పార్టీ నాయకులు కె.పోలినాయుడు, డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ అవినీతి నిరోధానికి లోక్‌సత్తా కట్టుబడి ఉందన్నారు. సురాజ్య ఉద్యమ కమిటీ అధ్యక్షుడు బరాటం రామేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి అంతానికి బహుముఖ పోరాటం అవసరమని, అందుకోసం రాజకీయ పార్టీలు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు బి.ఫల్గుణరావు, బి.జగదీష్, వి.అప్పలరాజు, టి.అన్నంనాయుడు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో సురాజ్య దీక్షలు, కార్యక్రమాలు




గుంటూరుజిల్లా కలెక్టరేట్ ఎదురుగా పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీ సారధ్యంలో జనచైతన్య రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ నిరాహారదీక్ష శిబిరాన్ని సీనియర్ సిటిజన్స్ నాయకులు డా॥జె.పి.వెంకటేశ్వర్లు ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో అవినీతిని అంతం చెయ్యడానికి, పాలనలో జవాబుదారితనాన్ని పెంచడానికి కోరలుగల లోకాయుక్త చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

**ముగింపురోజు** దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఐ.ఎం.ఎ.నగరశాఖ అధ్యక్షులు డా॥యన్.సత్యనారాయణ ప్రసంగిస్తూ ఇంటిముందు ప్రభుత్వం కంటి ముందు పాలనకు పంచాయతీలు, మున్సిపాలిటీలను స్థానిక ప్రభుతం కావాలన్నారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సి.శేషగిరిరావు సురాజ్య ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డా॥టి. సేవాకుమార్, వల్లూరి సదాశివరావు, కె.సాంబయ్య, హరినాధబాబు, తిరుపతమ్మ, శ్రీనాధ్, జె.వి.రాజేశ్వరరావు, షేక్‌సుభాని, వి.శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబరు 9,** అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం సందర్భంగా ప్రదర్శన వావిలాల సంస్థలో సమావేశం నిర్వహించారు.

## గుంటూరు

**వక్తృత్వపోటీలు :** అవినీతిరహిత సమాజ నిర్మాణంలో యువతపాత్ర అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీలకు న్యాయనిర్ణేతలుగా కె.కృపాచారి, గద్దె వెంకటేశ్వరరావు, బి.అజయ్‌కాంతలు వ్యవహరించారు.

**శ్రవర్ధిని విద్యాసంస్థలో సురాజ్యం :** ప్రజలందరికోసం సాగిస్తున్న సురాజ్య ఉద్యమంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని శ్రవర్ధిని విద్యాసంస్థల డైరెక్టర్ జియన్.గుప్తా పిలుపునిచ్చారు. స్థానిక బాజీపేటలోని శ్రవర్ధిని విద్యాసంస్థలో సురాజ్యఉద్యమ చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా॥సేవాకుమార్, శ్రవర్ధిని సంస్థ ప్రిన్సిపాల్ కె.రామయ్య ప్రభృతులు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సురాజ్య ప్రతిజ్ఞ చేశారు.

# సదానందానికి లోక్‌సత్తా సన్మానం

**హౌసింగ్‌బోర్డు కాలనీ :** డిసెంబర్ 9, అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం, సురాజ్య ఉద్యమ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన పి.సదానందంను లోక్‌సత్తా ఉద్యమ సంస్థ కరీంనగర్‌శాఖ ఆహ్వానించింది. అవినీతి రెవెన్యూ అధికారికి పట్టించి నందుకు ఆయనకు లోక్‌సత్తా కార్యాలయంలో సదానందంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా బాధ్యులు రాంచంద్రారెడ్డి, సయ్యద్ ముజఫ్ఫర్, ఆర్.వెంకటేశ్వర్‌రావు, ఎండీ అజాం, ఆర్.చంద్రప్రభాకర్‌లు పాల్గొన్నారు.

# లోక్‌సత్తా శ్రేణుల నిరసన దీక్ష

**రాయికల్ :** లోక్‌సత్తా అధినేత జయప్రకాష్‌నారాయణ్ దీక్షకు మద్దతుగా రాయికల్ అంగడిబజార్‌లో స్థానిక లోక్‌సత్తా ప్రతినిధులు నిరసన దీక్షచేపట్టారు. అవినీతి నిర్మూలన, లంచగొండి తనాన్ని నివారించేందుకు లోక్‌సత్తా సురాజ్యదీక్ష చేపట్టిందని వివరించారు. ఈ దీక్షకు మద్దతుగా టి.ఆర్.యస్., కాంగ్రెస్, బిజెపి, టిడిపి శ్రేణులు తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమాగౌడ్, తురుగ శ్రీధర్‌రెడ్డి, మహేంధర్ బాబు, ఆదివాసి, దళిత సంఘాల నేతలు కురిసెంగవేణు, అత్రం రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో సురాజ్య దీక్ష



స్థానిక సంస్థలకు రాష్ట్ర బడ్జెట్ నుంచి 10 శాతం నిధులను కేటాయించాలని లోక్‌సత్తా పార్టీ నాయకులు కే.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ మూడు రోజులుగా హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సురాజ్య ఉద్యమానికి సంఘీభావంగా ఆ పార్టీ నాయకులు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఒక రోజు దీక్ష చేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సురేష్, మునిక్రిష్టయ్య, సునీల్, చంద్రబాబు, విక్రమన్, లక్ష్మీరాజ్యం, కేశవులశెట్టి, సత్యనారాయణ, మునిచంద్ర పాల్గొన్నారు.

# చిత్తూరులో సురాజ్యం మార్చ్



లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ్ చేపట్టిన సురాజ్య ఉద్యమానికి సంఘీ భావంగా స్థానిక ఎస్పీ కార్యాలయం సమీపంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గాంధీవిగ్రహం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా లోక్‌సత్తా నాయకులు జయకుమార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా జరుగుతున్న సురాజ్య ఉద్యమానికి యువత ప్రధాన భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, చిరంజీవి, ఎం.సీ.ఎస్.రాజు, మాధవన్, నాగేశ్వరరావు, బి.నీలకంఠేశ్వర్లు, మల్లికార్జున, రవి, చెంగల్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఎస్.శంకర్, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో అవినీతి వ్యతిరేక దినం

అవినీతిపై పోరుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాల్సిన సమయం దగ్గర పడిందని లోక్‌సత్తా నాయకులు దేవర ఈశ్వరరావు అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయితీ కార్యాలయం అవరణలో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అవినీతి అంతం చేసే శక్తిని ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో అవినీతి ఎక్కువైంది. ప్రతి పనికి తగిన మూల్యం చెల్లిస్తేనే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం సేవలను కూడా లంచాలు చెల్లిస్తేనే గాని సేవలను వినియోగించుకోలేని దౌర్భాగ్య స్థితి దేశంలో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు యుఎస్ఎస్.వర్మ, జగ్గారావు, జోగారావు పలువురు పాల్గొన్నారు.






సురాజ్య ఉద్యమంలో కళాబృందాలు






సురాజ్య ఉద్యమంలో ఎగ్జిబిషన్ దృశ్యాలు











వికారాబాద్‌లో సురాజ్యం దీక్ష

సురాజ్యం పోటీల విజేతలతో ఎస్.ఎస్. రాజమౌళి





RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



జేపీ దీక్షకు సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad